సంపుటం 12 సంచిక 258 రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1928

గోలకొండపత్రిక

9—10—1959 హైదరాబాదు శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 నేజీలు 7 నయా పైసలు

101028

45 కోట్ల మేరకు బాండ్లు, ఋణాల సేకరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: భారత ప్రభుత్వం యీవేళ ఒక పత్రిక ద్వారా రు. 99.40 ఇష్యూ ధరతో 3 న్నర శాతం బాండ్లను [1969] 25 కోట్ల మేరకు, రు. 99 65 ఇష్యూ ధరతో 3 3/4 శాతం ఋణాన్ని [1974] 20 కోట్ల మేరకూ పేరించ దలిచినట్లు వెల్లడించింది. ప్రస్తుతానికి ఇవి సొంత పెట్టుబడి అకౌంటుపై రిజర్వు బ్యాంకు సేకరిస్తుంది. పెట్టుబడి పెట్టడానికి వ్యాపారస్తులు, పారిశ్రామికరంగాల వారూ సంసిద్ధంగా ఉండి డిమాండు చేస్తున్నందున ఇది పూనుకోబడిందట.

బ్రిటిష్ ఎన్నికల్లో 85 శాతం పోలింగ్

లండన్, అక్టో 8: భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12-30కు ప్రారంభమై తెల్లవారుజామున 2-30లకు ముగిసిన బ్రిటిష్ జనరల్ ఎన్నికల్లో అత్యుత్సాహంతో పాల్గొన్న ఓటర్ల సంఖ్య 1950 లో లేబర్ పార్టీ గెల్చినప్పటి 84 శాతానికి మించగలదని అంచనా వేశారు- కన్సర్వేటివులకు, లేబర్ పార్టీకి కూడా బాగా ఓట్లు పడ్డాయి. ఒకవేళ మాక్మిలన్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చినా చాల తక్కువ మెజార్టీ ఓటు రదని పరిశీలకులు భావిస్తున్నారు ఇప్పటి పార్లమెంటు బలం ఇది: కన్సర్వేటివులు వారిని బలపరచినవారు 343, లేబర్ 281, లిబరల్స్ 6-బ్రిటన్ ఓటర్ల సంఖ్య 3 న్నర కోట్లు ఉంది-

దురాక్రమణ వస్తే, చైనా సేనలను తరిమి కొట్టగలం

సమస్యపరిశీలనలో ఉన్నందున ఇప్పటిస్థితిపై తీసుకొనే చర్య ఉండదు: నెహ్రూ

బొంబాయి విభజన జరుగ వచ్చునని సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

భారత-చైనా సరిహద్దులో చైనా ప్రస్తుత స్థితిని మించి ఏమైనా దురాక్రమణలు జరిపితే పూర్తిగా నిరోధించి తీరగలమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ప్రస్తుతం చైనా ఆక్రమించుకొన్న భారత భూభాగాల విషయమై రాజకీయ స్థాయిలో వ్యవహారము నడుపుతున్నాము గనుక వాటిపై సైనిక చర్యలు గైకొనాలనే సంకల్పంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. ఏ దశలోనూ అంత పని అవసరం పడదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

అక్టోబర్ విప్లవదళ వార్షికోత్సవాలకు తాను పంపిన శుభాకాంక్షలకు చైనా ప్రధాని చౌ ఎన్ లై యిచ్చిన జవాబులో స్నేహాదృక్పథం వ్యక్తమవుతున్నదని, కాని అది ఏమైనా మార్పును సూచిస్తుందో లేదో తాను చెప్పలేనని శ్రీ నెహ్రూ అన్నారు- అయితే యీ జవాబు చాల మెరుగ్గా ఉందన్నారు.

కమ్యూనిస్టుపార్టీ తీర్మానానికి వ్యతిరేకత

చైనా-భారత సరిహద్దులో భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తానని శ్రీ నెహ్రూ అన్నారు- భారత దేశంలో ఏపార్టీ అయినా అలాంటి తీర్మానం చేయడం చాలా సాధారణమైన విషయమన్నారు.

సోవియట్‌తో ప్రత్యక్షంగా ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు

ఇండో-చైనా సరిహద్దు వివాదంపై సోవియట్ యూనియన్‌తో ఇండియా ప్రత్యక్షంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపలేదని శ్రీ నెహ్రూ అన్నారు- అలా జరిపినట్లు వచ్చినవార్తల్ని ఆయన ఖండిస్తూ యిక్కడి సోవియట్ రాయబారితో వివిధ అంశాల్ని చర్చించానన్నారు-

ప్రస్తుతం చైనా ఆక్రమించుకొన్న ప్రాంతాల్ని తిరిగి సైనికబలంతో ఆక్రమించుకోవాలనే సంకల్పం లేకపోయినా చైనా యింకా సరిహద్దును అతిక్రమిస్తుంటే ఇండియా చూస్తూ ఊరుకొనలేదని నెహ్రూ స్పష్టపరచారు లాంగ్జులోనూ, తూర్పు లడక్ ప్రాంతంలోనూ కొన్ని ప్రాంతాల్ని చైనా ఆక్రమించుకొన్నది ఇవి చాలచిన్న ప్రాంతాలు. కాని లడక్‌లోని ఆక్రమిత ప్రాంతం పెద్దదే-

ప్రశ్న: కృశ్చేవ్ యిటీలి పెకింగ్ పర్యటనవలన చైనాప్రజల్లో మార్పు వస్తుందని భావిస్తున్నారా?

జవాబు: కృశ్చేవ్ చాలా శక్తిమంతుడైన వ్యక్తి. ఆయనఎవరికైనా నచ్చితే చైనా సలహా యిస్తే ఆయన సలహా బాగా పరిశీలించబడవచ్చు. అయితే పెకింగ్‌లో కృశ్చేవ్ ఏమిచర్చలు జరిపారో నాకు తెలియదు.

ఎ. ఐ. సి. సి. చైనాపై చేసిన తీర్మానంలో దురాక్రమణను నిరోధించాలనడం రాజకీయంగానూ, సైనికంగానూ కూడ నిరోధించాలనే ఉద్దేశంతోనే చేయబడిందన్నారు.

ఐక్‌నుండి రహస్య ఉత్తరాలేమీ లేవు

ఐసెన్‌హోవర్ నుండి నెహ్రూకు రహస్య సందేశాలు వచ్చినట్లు వాటిని మధ్యలో రష్యా అడ్డంకొట్టి అమెరికా రహస్య పరిభాషను తెలుసుకొన్నట్లు కృశ్చేవ్ చెప్పాడని ప్రచురితమైన ఒక అంశంపై మాట్లాడుతూ నెహ్రూ ఐక్ నుండి తనకు సాధారణమైన పూర్వక లేఖలేతప్ప రహస్య సందేశాలేమీ రాలేదన్నారు.

రష్యా ప్రయోగించిన రోదసీ స్థావరాన్ని ప్రస్తావించి యిదిచాల అద్భుత విషయమేనని కొన్నాళ్ళలో మానవ జీవితాలపై సైన్స్ ప్రభావం అత్యంతంగా ఉండగలదనీ యీ దృష్ట్యా మద ప్రస్తుత సమస్యలన్నీ చిలిపివిగా కనిపిస్తాయనీ అన్నారు.

కరియప్పతో లేఖలు

ఒక విలేఖరికి జవాబిస్తూ శ్రీ నెహ్రూ తాను జనరల్ కరియప్ప ద్వారా అయూబ్‌ఖాన్‌కు కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం నడిపించాల్సిన అవసరమేమీ లేదనీ అన్నవహాబులు చూసుకోగల సమర్థులైన రాయబారులు ఇండియాకు కలరనీ చెప్పారు

ముస్లింలీగ్ పునరుద్ధరణ పట్ల వైముఖ్యం

ప్రధాని నెహ్రూ వివిధ రాష్ట్రాల్లో ముస్లింలీగ్‌ను పునరుద్ధరించాలనే విషయాన్ని విమర్శించారు. మతసంస్థతో తనకు సమీపం ఉండదన్నారు. కేరళలో కాంగ్రెసు ముస్లింలీగ్‌తో సంబంధాన్ని పెట్టుకోవడం, బొంబాయి, ఆంధ్ర, యు. పి లలో దాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు జరగడముపై వ్యాఖ్యానించ లనిందిగా నెహ్రూను కోరినప్పుడాయన అలా అన్నారు

బొంబాయి విభజన జరిగితీరుతుంది

ప్రస్తుత ద్విభాషా రాష్ట్ర విభజన జరిగితీరుతుందని పరిస్థితుల్ని బట్టి అనుకోవచ్చునని ప్రధాని నెహ్రూ అన్నారు- అయితే యీ విషయమై అంతిమ నిర్ణయం గైకొనబడలేదనీ, మంత్రివర్గం యీసమస్యను పరిశీలించలేదనీ నెహ్రూ అన్నారు- అయితే యీ సమస్యలో ఎన్నో చిక్కులు. అవరోధాలూ ఉన్నవనీ తొందరపడి ఏదో నిర్ణయాన్ని గైకొని అందరిపై రుద్దటం గాక ఏకగ్రీవ నిర్ణయానికి ప్రయత్నించాలనే దే తమకోరికఅనీ శ్రీ నెహ్రూ అన్నారు- ఏమైనా యీ విషయమై ఎక్కువ జాప్యం జరగరాదన్నారు-

నెలనెలా జరిపే విలేఖరులగోష్ఠిలో నేడు 80 నిముషాలపాటు ప్రధాని నెహ్రూ దాదా, నాగర్ హవేలీలపై హక్కుండాలనే పోర్చుగీసు అభ్యర్థన, అల్జీరియాకుస్వయంనిర్ణయాధికారంపై ఫ్రెంచి అధ్యక్షుడు డిగాలీ ప్రకటన, భారత పత్రికలపాత్రమున్నగు అనేక సమస్యల్ని కూడా ప్రస్తావించారు.

స్వతంత్ర పార్టీలో 29 మంది ఎం.ఎల్.ఏ.ల చేరిక

విజయవాడసభలో డెమోక్రాట్ల నిర్ణయం

విజయవాడ, అక్టోబర్ 8

రాష్ట్ర సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీలోని డెమోక్రాటిక్ విభాగంవారు యీ వేళ డా॥ ఎం చెన్నారెడ్డి అధ్యక్షతన సమావేశమై తాము ఆచార్య రంగా అధ్యక్షతనగల స్వతంత్ర పార్టీలో చేరడానికి నిశ్చయిస్తూ తీర్మానించారు- ఇప్పుడు 29 మంది ఎం- ఎల్- ఎ- లు యీ నిర్ణయంద్వారా స్వతంత్ర పార్టీలో చేరుతున్నట్లు డా॥ రెడ్డి చెప్పారు-

అసలు ఎస్- డి- పి- లోని డెమోక్రాటిక్ విభాగంలో రాష్ట్రఎం-ఎల్-ఏ లు 28 మంది ఉన్నారు- వారిలో శ్రీ హయగ్రీవాచారి విడిపోయి కాంగ్రెసులో చేరారు- అయితే ఇప్పుడు శ్రీ కుందా రామయ్య [కడప], శ్రీ చల్లా సుబ్బారాయుడు [అనంతపురం] తమ పార్టీలో చేరినందున మొత్తం 29 మంది ఎం- ఎల్- ఏ లు స్వతంత్ర పార్టీలో చేరుతున్నారని డా॥ చెన్నారెడ్డి తెలిపారు-

నేటి సమావేశానికి పార్టీ కార్యవర్గం, శాసనసభాపక్షానికు చెందిన 20 మంది మాత్రమే హాజరయ్యారు-

ఎస్- డి- పి- లక్ష్యాలతోనే అఖిలభారత స్థాయిలో "మేధావి, తలపండిన కాంగ్రెసువాది, కాకలుతీరిన రాజకీయవేత్త అగు రాజాజీనాయకత్వాన ప్రజల మనిషి రంగా అధ్యక్షతన స్వతంత్ర పార్టీ" ఏర్పాటుయినందున తామందులో చేరుతున్నామనీ మిగిలిపోయిన ఎస్- డి- పి- పట్ల తమకు సుహృద్భావమే ఉన్నదనీ వీరు తీర్మానంలో పేర్కొన్నారు-

చంద్రమండల రాకెట్ ప్రయోగంపట్ల డా॥ రాధాకృష్ణన్ నిరుత్సాహం

కోయంబత్తూరు, అక్టోబర్ 8

"చంద్రమండలాన్ని తాకగల రాకెట్‌ను రష్యాప్రయోగించిందంటే నాకానందం కలుగలేదు. ఇందుకు వలసినంత ఉన్నత శాస్త్రీయ గణిత విజ్ఞానంవల్ల యీ ప్రయత్నాలవల్ల ప్రజల కేమన్నా మేలు చేకూరగలదా? భారతదేశం చంద్రుని చేరుకోవలసిన దేమీ లేదు ఏదైనా ప్రక్షేపయోగం కాగల శాస్త్రజ్ఞుల అభివృద్ధిని తాకుతున్నది" అని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

గ్రహాల్ని చేరుకోవాలన్న పోటీతో మనకు సంబంధంలేదు, ఆపోటీ మన కక్కర లేదు అని ఆయన అన్నారు. ఇటువంటి శాస్త్రీయ ప్రగతివల్ల అగ్రరాజ్యాల మధ్యనే భయాందోళనలు యీర్ష్యలు ఎక్కువవుతున్నాయని ఆయన ప్రస్తావించారు.

ఢిల్లీకి బర్మా ప్రధాని రాక

శ్రీ నెహ్రూతో చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

బర్మా ప్రధాని జనరల్ నీవిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం కరాచీనుండి విమానంలో నేటి మధ్యాహ్నంయిక్కడికివచ్చారు.

ప్రధానినెహ్రూ, కేంద్రమంత్రులు, బర్మాలోని భారతరాయబారి, కేంద్రీ ఉన్నతాధికారులు పాలం విమానాశ్రయంలో ఆయనకు స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ బర్మాప్రధానికిపూలమాల వేశారు. ఆతరువాత బర్మా ప్రధాని గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఆతరువాత విదేశీ రాయబారులు, మంత్రులు, ఉన్నతాధికారులుఆయనకుపరిచయంచేయబడ్డారు- బర్మామ్రీలు, పిల్లలు, యిక్కడి బర్మా రాయబారి కార్యాలయోద్యోగులు ఆయనను కలుసుకొన్నారు.

సాంప్రదాయకంగా ప్రసంగించడానికి వేదిక ఎక్కడానికి బర్మా ప్రధాని నిరాకరించారు వెంటనే కారులో నెహ్రూతోపాటు కూర్చుంటి రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు.

నెహ్రూతో చర్చలు

ఆతరువాత కొంతసేపటికి నెహ్రూతో ఆయన సమావేశమై చర్చలు జరిపారు. రాత్రి నెహ్రూ బర్మా ప్రధాని గౌరవార్థం విందు చేశారు.

ఉభయ ప్రధానులూ యీసాయంత్రం 75 నిముషాల పాటు సమాలోచించుకున్నారు. మొదట 45 నిముషాలూ వారు ఇరువురు మాత్రమే సమావేశమయ్యారు రేపు ఉదయము ప్రధాని నెహ్రూ ఆగ్రాకు బయలుదేరే ముందు మళ్లీ చర్చలు జరుగుతాయి.

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

తగు ప్రాథమికచర్యలు తీసుకొనబడుతున్నాయని ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టోబర్ 8

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు తీసుకొనవలసిన చర్యలు చేయబడినవి ఏర్పాట్లు అన్నీ ప్రారంభించబడినవని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు సూచించారు-

ముఖ్యమంత్రి ఈ ఫ్యాక్టరీ స్థాపనకు యత్నిత సామగ్రి దిగుమతికై అవసరమైన విదేశీ నాణెమును రాష్ట్రప్రభుత్వం సంపాదించగలదని దీనికి అవసరమగు విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పాట్లు చేయబడుతున్నవని భూమిగూడా ఫ్యాక్టరీకై ప్రత్యేకించబడినదని అందువల్ల ఫ్యాక్టరీ స్థాపనకు అడ్డంకులు ఉండబోవని అన్నారు.

తెనాలికి తాము ఈ మధ్య వెళ్ళినప్పుడు పిల్లల పార్కులకై రు. 800 బహూకరించబడగా ఎరువుల ఫ్యాక్టరీ ప్రతిపాదన తెనాలినుండే వచ్చినదికావున అక్కడ ఇవ్వబడిన రు. 800 ఫ్యాక్టరీ స్థాపన నిధికి తొలివిరాళంగా ఉండటం బాగుండగలదని అన్నామని దానిని తెనాలి ప్రజలు అంగీకరించారని తెలిపారు ముఖ్యమంత్రి

తిప్పర్తి మండల కాంగ్రెసు ఎన్నికలు

తిప్పర్తి, అక్టో 8

తిప్పర్తి మండల కాంగ్రెసు సభ్యులు గడ్డం చెన్నకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన శ్యాంసుందర్ రెడ్డి అసిస్టెంటు రిటర్నింగు ఆఫీసర్ గారి నిగరానిలోసమావేశమై క్రింది కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు కంచర్ల రంగారెడ్డి ఉపాధ్యక్షులు కుర్రం పాపిరెడ్డి, కార్యదర్శి కైలాసం మైసయ్య, కోశాధిపతి, పల్ రెడ్డి అనంతరెడ్డి, మోటర్లు ఖాసిం అలిఅబిద్, కంచర్ల నారసింహారెడ్డి, గడ్డం చెన్నకృష్ణారెడ్డి, బోయినపల్లి భుజంగరావు, మామిడేల లక్ష్మీకాంతారావు, ఉప్పల వెంకయ్య, సిరోద్దీన్.

సమావేశములో శ్రీ మామిడేల లక్ష్మీకాంతారావు యింతవరకు మండల కాంగ్రెసు చేసినపనులు ముందు చేయవలసిన పనులు చేయుటలో అడ్డములచ్చు విషయములు వివరముగ చెప్పిరి.

శ్రీ ఖాసిం అలి అబిద్ సంస్థచేయవలసిన పనులు ప్రతిమెంబరు యొక్క బాధ్యతలును వివరించుతూ పదవులను పంచుకొనుటకన్న నడుము బిగించి ప్రతిమెంబరు పనిచేయవలెనన్నారు.

ఆదిలాబాదు

ముధోల్ బ్లాక్ ప్లానింగ్ మరియు అభివృద్ధి కమిటి వార్షికోత్సవం యిటీవల బ్లాకు కమిటి ఉపాధ్యక్షుడు శ్రీ రంగారావు పాల్కికర్ అధ్యక్షతన జరిగింది, బ్లాకు ప్రారంభించబడినవాటి నుండి జరిగిన అభివృద్ధిని సమావేశం సమీక్షించినది.

ముధోల్ బ్లాక్ ప్రాంతంలోని అన్ని గ్రామాలలో అక్టోబర్ 2 వ తేదీన వైభవంగా గాంధీ జయంతి ఉత్సవాలు జరిగినవి.

ముధోల్ మహిళామండలికూడ శ్రీమతి శకుంతలా సహగార్ అధ్యక్షతలో రామమందిరం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

పింగాణి సూదంటు రాళ్లు కృత్రిమ అయస్కాంతం

న్యూయార్క్, అక్టో 8

అమెరికాలోని బోయింగ్ ఏరోస్పేస్ కంపెనీ పింగాణి సూదంటు రాళ్ళను తయారుచేసింది. ఇవి మామూలు ఇనుపసూదంటు రాళ్ళకంటే మూడు రెట్లు శక్తిమంతమైనవని ఇటీవల ఆ కంపెనీ ప్రకటించింది. అదీకాక ఈ కొత్త సూదంటు రాళ్ళకు అత్యధిక ఉష్ణోగ్రతలలో సైతం శక్తి ఉడగదు. ఇనుప సూదంటు రాళ్ళ కంటేకూడా హెచ్చుకాలం మన్నికకలవి-

బరన్ అల్నైడు, బేరియమ్ అల్నైడు వంటి రెండు లోహపు ఆమ్లాలచూర్ణాలను కలపటంద్వారా ఈ పింగాణి సూదంటు రాళ్ళను తయారుచేసినట్లు యితే దానికి చుంబక క్షేత్రం (మేగ్నటిక్ ఫీల్డు) ఏర్పడుతుంది.

పిఠాపురం

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం సైలర్స్ యూనియన్ వారిచే మహాత్మాగాంధీ, కస్తూరిబాయిల విగ్రహాలవద్ద అక్టోబర్ 2 మొదలు 6 వ తేదీ వరకూ గాంధీజయంతి ఉత్సవాలు అతివైభవంగా జరపబడినవి 1949లో సైలర్స్ యూనియన్ వారు యీ విగ్రహాల్ని నెలకొల్పినారు 200 మందియూనియన్ సభ్యులు తాలూకా ప్రజల సహకారంతో ప్రతిఏటా గాంధీ జయంతి ఉత్సవాల్ని జరుపుతున్నారు.

2 వ తేదీ ఉదయం ప్రభాతభేరి ఊరేగింపు జండా ప్రతిష్ఠాపన జరిగినవి- డా॥ తనికెళ్ళ సత్యనారాయణ బాపూజీ దంపతుల విగ్రహాలకు పూలమాలవేశారు. రాత్రి ఆలిండియా రేడియో గాయకురాలు శ్రీమతి బి. నగరాజకుమారిచే శ్రీ కృష్ణరాయభారం హరికథ చెప్పబడింది 3వ తేదీ రాత్రి శ్రీ నిడదవోలు అమృతరామయ్య పార్టీ చేత శివాజీ చరిత్ర హరికథ చెప్పబడింది 4వ తేదీ రాత్రి శ్రీ సుంకర కృష్ణమాధవరావుబృందం బుర్రకథ చెప్పారు 5 వ తేదీన లలిత కళా పరిషత్తు [కాకినాడ] వారి లలిత సంగీత కార్యక్రమం జరిగింది- 6 వ తేదీన ఆంధ్ర నాటక కళా సమితివారు "ఢిల్లీ" నాటకాన్ని ప్రదర్శించారు.

ప్రతిరోజూ సూత్ర యజ్ఞం జరపబడింది- సైలర్స్ యూనియన్ నాయకులు శ్రీ వై-వి- భద్రం. ఎస్-అప్పారావు, పి. సూర్యరాజు, పి- కృష్ణమూర్తి యీ ఉత్సవాలు జయప్రదముగా జరగడానికి తోడ్పడినవారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

11 వ తరగతివరకూ ఉచితవిద్యా సౌకర్యము: రాష్ట్రప్రభుత్వలక్ష్యం

హైదరాబాద్, అక్టో 8

పదవతరగతి - పదకొండవ తరగతివరకు ఉచితవిద్యాసౌకర్యం కల్పించాలన్న లక్ష్యం, ఉద్దేశాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటించారు-

కన్నడ రాజకవి నృపతుంగునిపేరిట ఏర్పాటయిన నృపతుంగహైస్కూలు బహుళార్థసాధక విభాగానికి శంకుస్థాపన కావిస్తూ ముఖ్యమంత్రి యీహైస్కూలును కాలేజి చేయాలన్న అభిప్రాయాన్ని బలపరిచి ఇతర ప్రైవేటు కాలేజీలకు లభించే సహాయం దీనికి లభించగలదన్నారు- రాష్ట్రంలో తెలుగు-కన్నడ ప్రజల సామరస్యాన్ని అభినందించారు-

స్కూలును నిర్వహిస్తున్న కర్ణాటక శిక్షణ సమితి వర్కింగ్ అధ్యక్షుడు డా॥ మేల్‌కోటే మాట్లాడుతూ బహుళార్థ సాధక విభాగానికి 40 వేలుచాలవని ప్రభుత్వం మరో 65 వేలు ఇవ్వాలనికోరారు- సమితి అధ్యక్షుడు శ్రీ జవార్దనరావు దేశాయి [ఎం- పి] సభకు అధ్యక్షత వహించారు-

పంచాయత్ ఎన్నికలు:

కాంగ్రెసుకు 80 శాతం విజయలబ్ధి

సమితుల స్థాయిలో యీనెలలోనే కాంగ్రెసుపాఠిల నిర్మాణానికి ఏర్పాట్లు

హైదరాబాద్, అక్టోబర్ 8

పంచాయత్ ఎన్నికలలో పార్టీగా కాంగ్రెసు పోటీచేయకపోయినప్పటికీ కాంగ్రెస్ వాదులు సాధించిన విజయాలు చూస్తే కాంగ్రెసువిధానాల్ని, కార్యక్రమాల్ని ప్రజలెంతబలపరుస్తున్నారో స్పష్టం కాగలదటూ యీ వేళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి రాష్ట్రంలో ఇటీవలగా పూర్తయిన గ్రామ పంచాయత్ ఎన్నికలలో దాదాపు 80 శాతం విజయం కాంగ్రెసుకే లభించిందన్నారు.

ఈపంచాయత్ ఎన్నికలు పూర్తయి నందున ఇక నవంబరు 1 లోగా సమితు —జిల్లా పరిషత్తు చట్టం ప్రకారం 234 బ్లాకు సమితులు స్థాపించబడగలవని శ్రీరంగారెడ్డి చెప్పారు-

ప్రజాసహకారాన్ని పోత్సాహాన్ని పొందుతూ ప్రణాళికా కార్యక్రమాల్ని ఇతర నిర్మాణాత్మక కలాపాల్ని సాగించేందుకు ప్రతిపంచాయత్ సమితి, జిల్లా పరిషత్తుల స్థాయిలోను యీనెలలో కాంగ్రెసుపార్టీ నిర్మాణం జరుగుతుందని కూడా శ్రీ రంగారెడ్డి ప్రకటించారు- ప్రతి రెండు జిల్లాలను ఒక సీనియర్ కాంగ్రెసు సభ్యుని బాధ్యతకు వదిలారు- అతడు జిల్లాకు ఇద్దరు చొప్పున కాంగ్రెసు పార్టీల నిర్మాణ కృషిలో తనకు సాయపడేందుకు వ్యక్తుల్ని నామినేట్ చేశారు- ప్రతి సమితిలోను పార్టీని నిర్మించి ఎన్నికలు జరిపించేందుకు పి.సి.సి-ప్రతినిధులు కూడా కేటాయింపబడ్డారు-

ఇలా ఏర్పడిన సమితి కాంగ్రెసు పార్టీ నాయకులు ఉపనాయకులు సమితి అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు పోటీ చేస్తారు.

సీనియర్ కాంగ్రెసువారులు కాకేటాయింపబడిన జిల్లాలు ఇవి:

శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు [మహబూబ్‌నగర్, ఖమ్మం, హైదరాబాదు]; శ్రీ డి. సంజీవయ్య [వరంగల్, నల్లగొండ]; శ్రీ ఎ-శ్రీ వంతరావు [అదిలాబాద్, కరీంనగర్]; శ్రీ పి- తిమ్మారెడ్డి [మెదక్, నిజామాబాద్]; శ్రీ జె-వి- నరసింగరావు [ఉభయ గోదావరులు]; శ్రీ కె [బ్రహ్మానంద రెడ్డి [శ్రీకాకుళం,విశాఖపట్నం]; శ్రీ వి- బి- రాజు [కడప, చిత్తూరు, నెల్లూరు]; శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి [కర్నూలు,అనంతపురం]; శ్రీ పి- వి- నరసింహారావు [కృష్ణా]; శ్రీ పి- వెంకటరావు [గుంటూరు].

భారతప్రభుత్వం ప్రకటించిన ఇండియా-చైనా దేశాల సరిహద్దుల వివరాలు

కొత్తఢిల్లీ, అక్టోబర్ 8

భారత, చైనా దేశాలమధ్యఉత్తర సరిహద్దురేఖ నిడివి సుమారు 2 500 మైళ్ళు. ఇది వాయవ్య కాశ్మీరునుంచి తాలూకనుమధ్య ఇండియా, బర్మా, చైనా దేశాలు కలిసే కూడలి వరకూ విస్తరించివుంది- ఈ సరిహద్దు అనాదిగా వస్తున్న దే. అందుకే బాగా తెలిసినదే కొన్నిచోట్ల ఎల్లలను సరిగా యేర్పాటు చేయడమో లేదా స్పష్టంగా నిర్వచించడమో జరిగింది. అది కారకోరము కనుమగుండా ముజ్తాగ్, కారకోరమ్ శ్రేణులు ప్రక్కగానూ ఆ తరువాత క్యూయెన్‌లూన్ శ్రేణుల ప్రక్కగానూ 80 డిగ్రీల రేఖాంశం తూర్పు దిక్కు బిందువు వరకూ వెడుతోంది. ఆ తరువాత అది జలరేఖను అనుసరిస్తూ లవక్ కనుమగుండానూ, చాంగ్ చెంగ్ మో శ్రేణి ప్రక్కగానూ వెడుతోంది. పాన్ గాంగ్‌టోస్ పాన్ గూర్‌టోల్లకు అడ్డంగా వెడుతూ చాంగ్ కనుమగుండానూ, కైలాస్ శ్రేణి ప్రక్కగానూ వెడుతోంది. ఆ తరువాత అది దేమ్‌చోక్‌వద్ద నైరృతి మూలకు తిరిగి హోస్లే పర్వతాలు దాటి చూమార్‌కు దక్షిణాన పారా ఘూనదికి అడ్డంగా వెడుతోంది- అటువైపున స్పిటీ, పారాఘూ నదులగట్టునూ, గంగా, సట్లెజ్ నదుల గట్టునూ అనుసరిస్తూ, భారత, నేపాలు, చైనాదేశాల కూడలి వరకూ వెడుతోంది సిక్కిం, టిబెటుల మధ్య సరిహద్దుకూడాజలరేఖే. అయితేభూటాన్, టిబెటులమధ్య హిమాచలయ పర్వతరేఖ సరిహద్దు భూటాన్ తూర్పు సరిహద్దునుంచి తాలూకనుమలో ఒక బిందువు వరకూ దాదాపు 700 మైళ్ళ నిడివైన భారత దేశపు ఈశాన్య సరిహద్దులో చాలాభాగం బ్రహ్మపుత్రా నది ఉత్తరదిక్కుగట్టే

కాశ్మీరు, టిబెటుల సరిహద్దు:- ఈ సరిహద్దు నిడివి దాదాపు 1.100 మైళ్లు. అందులో పడమటి భాగంలో దాదాపు 3 వందలమైళ్ళ నిడివిలో కాశ్మీరు ప్రాంతాన్ని ఇప్పుడు పాకిస్తాను చట్టరహితంగా ఆక్రమించుకుంది- చైనాతో కాశ్మీరుసరిహద్దులో చాలాభాగం స్పష్టంగా నిర్వచించిన జలరేఖ ప్రక్కగా పోతోంది: ముఖ్యముగా తూర్పుభాగాన్ని మూడుశతాబ్దాల వాడుకరీత్యా గుర్తించారు. 1684వ సంవత్సరంలోనూ, ఆ తరువాత 1842వ సంవత్సరంలోనూ లడఖ్, టిబెటులమధ్య కుదిరిన సంధులపై సంతకాలు జరగడంతోఆరేఖను ధృవపరచడం జరిగింది. ఈ సరిహద్దు రేఖప్రకారం అక్సాయ్, చీన్ పీఠభూమి అంతానూ. చాంగ్‌చోంగ్ మో లోయ, పాంగాంగ్, రుప్సూ, హోస్లే ప్రాంతాలూ భారతదేశంలో వున్నాయి అయితే చైనా దేశపటాలు మాత్రం యీ ప్రాంతంగుండా వెళ్లే సరిహద్దు రేఖను మరింత పశ్చిమదిశగా చూపుతున్నాయి- దానితో 6 వేల చదరపుమైళ్ల ప్రాంతం,అంటేలక్సాయ్ చీన్‌లో చాలాభాగం, చాంగ్‌చోంగ్ మో లోయభాగాలూ, పాంగాంగు స్పాంగూర్‌టోస్. చాంగ్‌లా ప్రాంతాలు టిబెటులో వున్నట్లుగా చూపుతున్నాయి చైనా వారు నిర్మించిన ఆ రోడ్డు అక్సాయ్‌చిన్ తూర్పుభాగంగూడా దాదాపు వందమైళ్ళ నిడివిలో వుంది- ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయిందని 1957 సెప్టెంబరులో ప్రకటించారు- 1958 లో అక్సాయ్ చీన్ ఉత్తర సరిహద్దులోనూ, 1959లో స్పాంగూర్ ప్రాంతంలోనూ భారతీయబృందాలను వారు అరెస్టుచేశారు

పంజాబు-టిబెటు సరిహద్దు:- దీని నిడివి దాదాపు 70 మైళ్ళు. ఇక్కడ దక్షిణభాగంలో సరిహద్దును వాడుకరీత్యావున్న సరిహద్దుకు నాలుగైదు మైళ్ళ పశ్చిమంగా చైనాపటాలుచూపుతున్నాయి. అది స్పీటే, పారాఘూ నదుల మధ్యగట్టు 1956 లోనూ 1957లోనూ చైనావారి బృందాలు యీ ప్రాంతాలకు వచ్చి చూశాయి

4 వపేజీ చూడుడు

దసరాకు వివిధ రకముల నూతన స్టాకు

నీలకంఠం నర్సిములు

చేనేత బట్టలదుకాణం

వివాహములకు పండుగలకు ప్రత్యేక నిలయం

సుల్తాన్‌బజారు (ఫోన్:4907) హైద్రాబాద్ = మాకు బ్రాంచులులేవు

ఆహార & వ్యవసాయ మంత్రాంగము

హైదరాబాద్ డిపోలో వున్న 40 టన్నుల బియ్యము మరియు 0.11 టన్నుల గోధుమలు, రీజనల్ డైరెక్టర్ మర్యాదు వారు హైదరాబాద్‌లోని తమ కార్యాలయ ఆవరణలో 26-10-1959 ఉదయం 11-0 గం॥ బహిరంగ వేలమున అమ్మెదరు. స్టాకు వివరములు మరియు వేలం యొక్క నిబంధనలు, పరతులను డిప్యూటీ డైరెక్టర్ (ఆహార) గ్రిన్ గేట్స్, సైఫాబాద్, హైదరాబాద్ నుండి దరఖాస్తుపై ఉచితముగా పొందవచ్చును గెలుపొందిన బిడ్డరు చారు పాటపూర్తి అయిన వెంటనే తనకు కేటాయించిన మొత్తము మీద పాటడబ్బుకు 10% డిపాజిట్ పైకము చెల్లించవలెను.

DA-546 (2)

7 వ వారము.

నేటినుండి.

రీగల్

హైద్రాబాద్.

చందమామ ఫిల్మ్స్ వారి

సిపాయి కూతురు

తా:- జమున, సూర్యకాంతం, వాగయ్య, గుమ్మడి, రాజబాల, బాలకృష్ణ, సత్యనారాయణ, రమణారెడ్డి.

(పూర్ణ విడుదల)

ముచ్చటైన 3 వ వారము

బక్షీజంగ్ బహదూర్ వారి

టిప్పు సుల్తాన్

తా: జైరాజ్, అనితాగుహ, సురేష్ కృష్ణకుమారి, రూప్‌మాల, కొత్తనటి జీవ్‌కాల.

దర్శకత్వం: జగ్‌దీశ్ గౌతం.

ప్యాలెస్ హైదరాబాద్.

మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

లక్ష్మి వరంగల్

త్వరలో: లిబర్టీ - నాందేడ్.

— హంపా పిక్చర్స్ రిలీజ్ —

(Trupix)

వికారి సం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి
రా 9-1 పూ పా 6-12
రా వ 1-53 మొ॥ 3-31 వరకు
దుర్గాష్టమి
[శాలివాహన శకము: 17-7-1881]
1959 అక్టోబరు 9 శుక్రవారము

ఏకత్వం

"విభిన్న మతములు వుండవచ్చును. కాని సత్యము, ధర్మము, ప్రేమ - వీటిని అనుసరించవలసిన అవసరము అన్ని మతములు బోధించుచున్నవి. కనుక మార్గములు వేరైనా, లక్ష్యము వేరుకాజాలదు. మనము ఢిల్లీ వెళ్ళవలెనని భావించితిమనుకొనుడు. ఢిల్లీ వెళ్ళు మార్గములు అనేకముగ వుండవచ్చును. కాని ఢిల్లీ అనునది ఒకటేగదా!"

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 అక్టోబర్ 9

శుక్రవారము

మన దేశములో పబ్లిక్ వర్క్సుశాఖలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ప్రజలనుండి పన్నుల రూపముగాను, ఋణ రూపముగాను, ఇతరవిధాలుగను పొందుచున్న ఆదాయములో అధిక భాగము పబ్లిక్ వర్క్సు శాఖల ద్వారా ఖర్చుచేయుట జరుగుచున్నది. అందుచేత యీ శాఖల సమర్థత అభివృద్ధి పొందవలెనని సర్వజనులు వాంఛించుట సహజమైన సంగతి. ఈమధ్య పూనాలో ఒక సమావేశమున ప్రసంగించుచు భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచము మొత్తము మారుచున్నప్పటికిని, పబ్లిక్ వర్క్సుశాఖలలో మార్పు కనుపించుటలేదని తెలిపినారు. ఇట్లు ప్రధాన మంత్రిగారివంటి బాధ్యతగల వ్యక్తులు బహిరంగ సమావేశాలలో ప్రస్తావించుటకు తగినన్ని ఆధారాలు కలవని నిస్సందేహముగా విశ్వసించవచ్చును. దేశీయులలో ప్రతి పౌరునికిని యీ విషయమైకొంత అనుభవము కలదు. ఆ అనుభవముపై అభిప్రాయమును పూర్తిగా బలపరచుచున్నది.

శ్రీ నెహ్రూ తన ప్రసంగములో యింకను విశదముగా తెలిపియున్నారు. "... పబ్లిక్ వర్క్సుశాఖలు బ్రిటిష్ పరిపాలన నాటి సాంప్రదాయాలనే ఇంకను పాటించుచున్నవి. క్రొత్తభవనాల నిర్మాణ విషయములో యీ శాఖలకుగలభావాలు పాతకాలానికి చెందినవిగానే యున్నవి. ...పాఠశాలలకు, దవాఖానాలకు చౌకగా, నిరాడంబరముగా నుండు భవనాలను నిర్మాణము చేయు అవశ్యకతకలదు." ఈ అభిప్రాయముతో సాధారణముగా అందరు యేకీభవించ గలరని నిస్సందేహముగా చెప్పవచ్చును.

మన పబ్లిక్ వర్క్సుశాఖల అనుభవము చాల అసంతృప్తికరముగా కనుపించుచున్నది. మన దేశములోని నిర్మాణములలో అధికమైన జరుగుచున్న ఖర్చు యెక్కువగా కనుపించుచున్నది. ఈ ఖర్చునుతగ్గించి నిర్మాణములను చౌకగా నిర్వహింపగలఅవకాశములకలదని యీవిషయములో అనుభవజ్ఞులైనవారు చెప్పుచున్నారు. ఈ ఖర్చును తగ్గించుటకుగూడ మన ఇంజనీయర్లు మరియు పబ్లికు వర్క్సుశాఖలు యెక్కువ శ్రద్ధ వహించవలసిన అవసరము ఎంతయోకలదు "పబ్లిక్ వర్క్సు శాఖల సమర్థతనుగూడ అభివృద్ధి చేయవలసిన అవసరము ఎంతయో కనుపించుచున్నది. చేసిన నిర్మాణములు స్వల్ప కాలములోనే శిథిలమై తత్ఫలితముగా జనసామాన్యమునకు కలుగుచున్న వ్యయ ప్రయాసల యొక్క నిదర్శనాలు మన యెదుట యెన్నియైననుకలవు పబ్లిక్ వర్క్సు శాఖలలో డబ్బు హారతికర్పూరమువలె హరించిపోవుచున్నదని చెప్పబడుచున్నది. పేదదేశమైన మనదేశము యీ పబ్లిక్ వర్క్సు శాఖల వ్యయము భరించుట చాల దుస్సహమని భావించబడుచున్నది.

నీతి, నిజాయితి, దేశాభిమానము మొదలైన సద్గుణాల ప్రభావము పబ్లికువర్క్సుశాఖల మీద యెక్కువగా పడవలసిన అవసరముకలదు. సెప్టెంబరు నెలలో ఒక సమావేశమున ప్రసంగించుచు, భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గారు మన ఇంజనీయర్లలో చిత్తశుద్ధి, శీలము, దేశాభిమానము మొదలైన సద్గుణాలు పెంపొందవలెనని తెలిపియుండిరి. ఈ వారము కేరళవిశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసము నిచ్చిన శ్రీమహామాయూత్ కబీరుగారు తమ ప్రసంగములో "...మనము అనుసరించు విధానము యెటువంటిదైనప్పటికిని, దానిని అమలుచేయు వ్యక్తులు సమర్థత, నీతి మరియు కష్టపడి పనిచేయు స్వభావము గలవారైనచో సంతృప్తికరమైన ఫలితాలు లభించగలవు. పారసత్వానికి అత్యవసరమైన యీ గుణాలు లోపించిన యెడల యేవిధానమును అనుసరించినప్పటికిని దేశము అభివృద్ధి పొందజాలదు" అని తెలిపియున్నారు. ఈ దృక్పథముతో పబ్లిక్ వర్క్సుశాఖల సమర్థతను అభివృద్ధిచేయుటకు తగు యేర్పాటులు దేశశ్రేయస్సు దృష్ట్యా జరుగవలసియుండును:

1961 వ సంవత్సరం జనాభా లెక్కల తయారీ

గడువు ఫిబ్రవరి 10 నుంచి మార్చి 3 వరకు

న్యూఢిల్లీ, అక్టో 8

1961 వ సంవత్సరం జనాభా లెక్కలతయారీ సందర్భంలో జనాభా వివరాలను తయారు చేయడానికి గడువుకాలం 1961 ఫిబ్రవరి 10 నుంచి మార్చి 3 వరకూ నిర్ణయించారు. ఈ గడువుకాలం 22 రోజులు ఇందులో చివరి 3 రోజులూ సేకరించిన లెక్కల సవరణకు వినియోగించారు.

జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం 1960 ఏప్రిల్‌లో ప్రారంభమౌతుంది. దేశంలోని అన్ని కుటుంబాల జనాభా లెక్కలను సేకరించి జాబితాలు తయారు చేస్తారు. ఈ పని నవంబరులో పూర్తిఅవుతుంది. నవంబరు నుంచీ సుమారు 10 లక్షలమంది జనాభా లెక్కల సేకరణ ఉద్యోగులకూ, అజ్మాయిషీ ఉద్యోగులకూ మూడు నెలల శిక్షణ మొదలవుతుంది. దేశంలోని మొత్తం 40 కోట్ల జనాభాకు సంబంధించిన లెక్కలు తయారవుతాయి. సుమారు 8 కోట్లు ఇళ్ళు, చిన్న పట్టణాలలోనూ, గ్రామాలలోనూ వున్నాయి. పరిశీలనపాటు యిక్కడ జరిగిన జనాభా లెక్కల సూపరింటెండెంట్ల సమావేశంలో పై నిర్ణయాలు చేశారు. ఈ సమావేశం యీ ఉదయం ముగిసింది. జనాభా లెక్కల కమిషనరు శ్రీ ఆశోకమిత్రా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జనాభా లెక్కల సేకరణ కార్యకలాపాలు ముగిసిన తర్వాత ఆ సమాచారం సరిగా వున్నదీ లేనిదీ భాయపర్చుకోడానికి 1961 ఏప్రిల్‌లో పునఃపరిశీలన జరుగుతుంది. ఈ సందర్భంలో ముఖ్యమైన వెరశి సంఖ్యలను మాత్రం పరీక్షిస్తారు, గృహాల సంఖ్యను నిర్ణయించడం, గృహాల వారీ జాబితాలను తయారు చేయడంలో కొత్త పద్ధతిని అనుసరించాలని కూడా పై సమావేశం నిర్ణయించింది. మొట్టమొదట దేశంలోని కుటుంబాలు, గృహాల సంఖ్యను తయారు చేస్తారు ఆ తర్వాత ఎన్నికలు, సమూహాన్ని సర్వేలు విషయక వ్యవహారాలకూ వీలుగా వుండేట్లు గృహాలకు సంఖ్యలను నిర్ణయించడం జరుగుతుంది. ఈ ప్రాథమిక సమాచారం దేశంలోని గృహాల పరిస్థితిని గురించి తెలుసుకోడానికి వీలవుతుంది ఫ్యాక్టరీలు వర్క్సుషాపులు, యితర సంస్థలు ఎక్కడెక్కడ ఎన్నెన్ని వున్నదీ, వాటిలో పనిచేసే కార్మికుల సంఖ్య, అవి ఉత్పత్తిచేసే సరుకులు, అవి ఉపయోగించే విద్యుచ్ఛక్తి లేక ఇతర ఇంధనాల వివరాలు అన్నీ కూడ తెలుసుకోగలవు.

రైల్వే ప్రాంతాలు, రక్షణ సంస్థలు, కంటోన్మెంట్లు, కోస్తా ప్రాంతాలు, తీరంలోని నౌకలలో నివసించే సిబ్బంది, దేశాలలో తయారయ్యే పడవలలోనూ, రేవులలో నివసించే సిబ్బంది వివరాలు సేకరించడానికి ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. అరణ్యాలలోనూ, దుర్గమ ప్రాంతాలలోనూ పనిచేసే వారూ, సముద్రయానంచేసే వ్యక్తుల యొక్క వివరాలను కూడ జనాభా లెక్కల సేకరణ ఉద్యోగులు సేకరిస్తారు.

దేశం మొత్తంమీద నగర జనాభా అతివేగంగా పెరుగుతున్నందున 1961 తర్వాత జనాభా లెక్కల తయారీకి వీలుగా వుండేందుకు నగర ప్రాంతం అన్న దానికి దేశానికంతకూ వర్తించే ఏకైకనిర్వచనం ఇవ్వబడింది- నగరాలు ఏ విధంగా పెరుగుతున్నదీ, నివాసాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నదీ, తెలుసుకోవాలని కూడ పై సమావేశంలో నిర్ణయించారు.

జనాభా లెక్కల సేకరణ ఉద్యోగి ఒక నిర్దిష్ట ప్రాంతం కేటాయించడానికి గాను దేశంలోని ప్రతిభాగం యొక్క తాజా పటాలను తయారు చేయాలని అంగీకరించబడింది. భారత ప్రభుత్వ సర్వే జనరలు, రాష్ట్రాల భూమ్యాదాయ, సర్వేశాఖల సహకారంతో యీ కృషి నిర్వహిస్తారు.

జనాభా లెక్కల సేకరణ శాఖ దేశమంతటికీ ఒకే విధానం అనుసరిస్తుంది- రిజిస్ట్రారు జనరలు కార్యాలయము మొత్తం అజమాయిషీ క్రింద యీ సేకరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది- రాష్ట్రాలలో యీ క్రింది ఉద్యోగులు పరువగా పై వారి అధికారానికి లోబడి పనిచేస్తారు- జనాభా లెక్కల సూపరింటెండెంటు, జిల్లా ఉద్యోగి ఆయన ప్రతినిధి, సబ్ డివిజనల్ ఆఫీసరు, తాలూకా, తహసీల్ లేక సర్కిల్ ఆఫీసరు, వారికి తోడు ఛార్జిసూపరింటెండెంట్లు, సర్కిలు సూపర్ వైజర్లూ, జనాభా లెక్కల సేకరణ సిబ్బందిగా వుంటారు

జనాభా లెక్కల సేకరణకు తయారుచేసే ప్రశ్నావళి, నిబంధనలు వీలైనంత చిన్నదిగానూ, ప్రజాసామాన్యానికి అర్థం అయ్యేట్లుగానూ వుండాలని దేశీయాంగ మంత్రి చేసిన సూచనకు యీ సమావేశం అంగీకరించింది- సంస్థలలో నివసించే వారి యొక్క, నివాసుల యొక్క లెక్కల సేకరణకు ప్రత్యేక రకం నిబంధనలను రూపొందించారు- నివాసుల లెక్కల సేకరణకు సంక్షేమ సంస్థల సహకారం తీసుకుంటారు-

ప్రశ్నావళి ముందు పరీక్షలు జరిపి నందున దేశమంతటికీ వర్తించే నిర్వచనాలు, సిద్ధాంతాలు లభించినందున అలిఘర్, కలకత్తా, వారిక్‌లోని మూడు ప్రభుత్వ ముద్రణాలయాలలోనూ ముద్రణ కార్యకలాపాలను సమన్వయించాలని నిర్ణయించారు- అన్ని పెద్దూళ్ళు, నిబంధనలు భారత దేశంలోని ప్రముఖ భాషలలోకి అనువదిస్తారు- జనాభా లెక్కల సేకరణ ఉద్యోగి తన ప్రాంతంలోని ప్రజల యొక్క భాషలోగల ఫారములనే వుపయోగిస్తారు-

రాష్ట్ర మూడవ ప్రణాళికా రచన

త్వరలో అన్ని పార్టీల ప్రతినిధులుకల కమిటి ఏర్పాటు

కొత్తఢిల్లీ, అక్టోబర్ 8

రాష్ట్ర మూడవ పంచవర్ష ప్రణాళికా రచనకై త్వరలో అన్నిపార్టీల ప్రతినిధులతో కూడుకొన్న కమిటీ ఒకటి ఏర్పరచబడగలదని ఆర్థికమంత్రి శ్రీ బత్మానందరెడ్డి ఈకమిటీ సభ్యుల పేర్లను కొద్దిరోజుల్లో ప్రకటింపగలరని ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి తెలిపారు.

ఈ కమిటీలోకి అన్ని పార్టీల ముఖ్యులు తీసుకొనబడివారనిరాష్ట్రం వెలుపలి ప్రముఖులు గూడా కొందరు దీనిలోనికి తీసుకొనబడివారని ప్రణాళిక ప్రజలది కావున దీనిలో అన్ని పార్టీలవారికి ప్రాతినిధ్యం ఉండగలదని వివరించారు

మున్సిపల్ కార్మికులకు తలా రు. 40

1956 సమ్మెకాలపు వేతనం చెల్లించ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 8

1956 లో సమ్మెజరిపిన కాలపు వేతనాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు 3 వేల మంది పొందగలరు.

ఈసమ్మె కాలపు వేతనాన్ని చెల్లించడానికై మున్సిపల్ కార్పొరేషన్ మరియు కార్మిక నాయకులమధ్య ఒప్పందం కుదిరినది. సమ్మెకాలానికై రు. 40 చొప్పున ప్రతి కార్మికునికి చెల్లించవలసి రాగలదు. కాపురరు.12 వేలు కార్పొరేషన్ ఈ మాసములో ఖర్చుచేయవలసి రాగలదు.

1956 సంవత్సరంలో మున్సిపల్ కార్మికులు 25 రోజులు సమ్మెజరిపారు. హనుమంతరావు కమిటీ సిఫారసు చేసిన వేతనపు స్కేళ్ళు అమలు పరచవలసినదిగా కోరారు. ఈసమ్మె చేయబడిన రోజుల వేతనము వారికి లభించలేదు.

జూలై నెలలో పారిశ్రామిక సంబంధాలు

న్యూఢిల్లీ, అక్టో 8

1959 జూలై నెలలో కొత్తగా 93 పారిశ్రామిక వివాదాలు రావడముతో ఆనెలలో వివాదాల మొత్తం సంఖ్య 139 అయింది వాటిలో 25 లాకౌట్లు. అంతకు ముందు నెలలో మొత్తం 154 వివాదాలలోనూ కొత్తవి 102-

భారత ప్రభుత్వ కార్మికసమాచార కార్యాలయం యింకా ఈ వివరాలు ప్రకటించింది. జూలై నెలలో ఈవివాదాలసగటు కాలపరిమితి 12.4 రోజులు జూన్ నెలలో 10 4 రోజులు.

జూలై నెలలో 101 వివాదాలు ఆఖరయ్యాయి. వాటిలో 66 వివాదాలు ఒక్కొక్కటి అయిదురోజులకు మించి లేవు 14 వివాదాలు ఒక్కొక్కటి 30 రోజులకుపై అపరిష్కృతముగా ఉన్నాయి.

సమీక్షా కాలములో మొత్తం 685279 పురుషుల పనిగంటలు నష్టమయ్యాయి. అందులో నూటికి 80.9 వంతులు అంటే 554080 పురుషుల పనిగంటల ఉత్పత్తి పరిశ్రమలవర్గంలో నష్టమయ్యాయి- గనులూ, రాళ్ళగనుల తవ్వకంలో 66832పురుషుల పనిగంటలూ—అంటే మొత్తంలో నూటికి 5-1 వంతులు—నష్టమయిన వి. వీటితో పోల్చిచూస్తే యితర పారిశ్రామిక రంగాలలో నష్టపడిన పనిరోజులు చాలా తక్కువ.

జూలైనెలలో ఎక్కువ పనిరోజులు నష్టపడిన రాష్ట్రం చెన్నరాష్ట్రం. నష్టపడిన పని రోజుల సంఖ్య 326271. ఆతరువాత పశ్చిమబెంగాలు, బొంబాయి, మధ్యప్రదేశ్, మైసూరు రాష్ట్రములు వస్తాయి. పశ్చిమ బెంగాల్‌లో 150979 పురుషుల పని రోజులూ, బొంబాయిలో 73605 పురుషుల పని రోజులూ, మధ్యప్రదేశ్‌లో 42559 పురుషుల పని రోజులూ. మైసూరులో 32200 పురుషుల పనిరోజులూ నష్టమయినవి. అంతకు ముందు నెలతో పోల్చితేపశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ ఢిల్లీ, కేరళ, మధ్యప్రదేశ్‌లలో నష్టపడిన పనిరోజుల సంఖ్య హెచ్చింది- తక్కిన అన్నిరాష్ట్రాలలోనూ తగ్గింది

ఉత్పత్తి పరిశ్రమల వర్గంలో పారిశ్రామిక అశాంతిసూచిక—ఆధారంగా 1951-జూలైనెలలో 179-శాతాన్నిలికం ఉంది. అంతకు ముందు నెలలో అసూచిక 228 -నమోదయింది-ఉంది-

సంక్షిప్తవార్తలు

శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధ

జలంధర్, అక్టోబర్ 8: కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ఒక ఆసుపత్రి భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ జాతి పునర్నిర్మాణ కృషికి శక్తికొలది విరాళాలివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రష్యాలో అణుశక్తి స్టేషన్లు

వాషింగ్టన్, అక్టోబర్ 8: అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు జాన్ మెక్‌గాన్ ఒకప్రకటనచేస్తూ తాను సోవియటు యూనియన్‌లోని అణుశక్తి స్టేషన్ల పరిశీలనకయి పదిరోజుల పర్యటనను నేడు ప్రారంభించానన్నారు- సోవియటు అణుశాస్త్రవేత్త ప్రొ॥ వాసిలీ విమిలియనోవ్ ఆదేవిధంగా అమెరికాలో పర్యటిస్తారన్నారు-

ప్రత్యేక ఆహారమండలం ప్రశ్న యికలేదు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, అక్టో 8

కేంద్ర ప్రభుత్వం యిప్పుడు కొత్త ఆహార మండలాల్ని ఏర్పాటుచేస్తున్నది గనుక యిక ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఆహారమండలాన్ని ఏర్పాటు చేయాలనే ప్రశ్నను తిరగతోడే సమస్యఉత్పన్నం కాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు విలేకరులకు చెప్పారు-

ఇరాక్ ప్రధాని కాసింకు తుపాకిగుండు దెబ్బ

బగ్దాద్ వీధిలో వెళ్లుతుండగా భుజానికి గాయం

టెల్ ఎవివ్, అక్టోబర్ 8

ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ కాసిమ్ కారులోవెళ్ళుతుండగా తుపాకితో కాల్చబడి భుజానికి గాయం తగిలినదని బాగ్దాద్ రేడియో ఒక వార్తను ప్రసారంచేసినది.

అయితే భుజానికి తగిలిన గాయం స్వల్పమైనదేనని అంత ప్రమాదకారి కాదని చెప్పబడుచున్నది. బగ్దాద్‌లో రషీద్ అలి వీధిగుండా ప్రయాణంచేస్తుండగా ఈ సంఘటన జరిగినది

భారత దేశంలో బ్రిటిష్ ట్రాక్టర్ల ఉత్పత్తి

లండన్, అక్టోబర్ 8

భారత దేశంలో బ్రిటిష్ ట్రాక్టర్లను ఉత్పత్తి చేయాలనే పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది-

ఒక బ్రిటిష్ కంపెనీ, భారత దేశంలోని ఒక ప్రయివేటు కంపెనీ యీ ప్రాజక్టును ప్రారంభించినట్లు తెలుస్తున్నది- ఈ ఫ్యాక్టరీ ఏటా 1250 ట్రాక్టర్లను తయారు చేస్తుందని తెలుస్తున్నది-

స్వతంత్రపార్టీ నియోజకవర్గ కన్వీనర్లు

విజయవాడ, అక్టోబరు 8

స్వతంత్రపార్టీ ప్రధాన కన్వీనరు శ్రీ గొల్లపాటి వెంకట సుబ్బయ్యగారు యీ దిగువ వారిని శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు, నియోజకవర్గ కన్వీనర్లుగా నియమించువున్నారు.

శ్రీకాకుళం జిల్లా:

సోంపేట: అణగిరి దానయ్యగారు, చిన్నాల లక్ష్మీనారాయణ గారు. యిచ్ఛాపురం: ఆరంగి బలరామస్వామి గారు, దక్కత పీతాంబర రెడ్డిగారు, బ్రాహ్మణతర్ల: బడగల జగన్నాధరావు గారు, బి పాండురాజు గారు, టెక్కలి: వెంగళ్ల సూర్యారావుగారు, తెండి అప్పారావుగారు, నరసన్నపేట: జి. యల్. నాయుడుగారు, నగరికటకం: కిల్లి అప్పారావు నాయుడుగారు, చిగురుపల్లి శ్రీరామమూర్తిగారు, పాతపట్టణం: మొగిలి అప్పన్నగారు, యెన్ని షణ్ముఖరావుగారు, శ్రీకాకుళం: ఎల్. సారథిరెడ్డిగారు, పేరు మహమ్మదుపురం: బొడ్డేపల్లి లక్ష్మీనారాయణగారు, పాలకొండ: గరిమెళ్ల కామేశ్వరరావు.

విశాఖపట్టణం జిల్లా:

అనకాపల్లి: బి నారాయణరావు గారు, యలమంచిలి: పప్పల బాబూనాయుడుగారు, నరసీపట్టణం: వాడపల్లి సూర్యనారాయణరాజు గారు, గోలుకొండ: సుర్ల సత్యముగారు: మాడుగుల: రాపేటి రామునాయుడుగారు, చోడవరం: బి. సూర్యనారాయణగారు, ఎస్. కోట: ఎస్. పైడితల్లిగారు, విశాఖపట్టణం: వాడ్రేగుల రమేశచంద్రదత్తుగారు, విజయనగరం: గొర్లె కాలనాయుడుగారు, విశాఖపట్టణం తాలూకు: టి. నరసింగరావుగారు కడిశి నియోజకవర్గం: టి. అప్పన్నగారు; ఏరవాడ: పాలాపు అప్పలనాయుడుగారు. జి. పెద్దిరాజుగారు. అనకాపల్లి: బి ఏ. వంతులు

రాష్ట్ర భూసంస్కరణల బిల్లుపై ప్లానింగ్ కమిషనుతో చర్చలు

వచ్చే 18 వ తేదీన రెవిన్యూమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ఢిల్లీ ప్రయాణం

తోటల్ని మినహాయించ వచ్చునని ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టో 8

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ డిసెంబర్ రెండోవారములో ప్రారంభము కానున్న రాష్ట్రశాసనసభ వచ్చే సమావేశంలో భూ సంస్కరణల శాసనమే ప్రధానస్థానం ఆక్రమిస్తుందని అన్నారు.

ఆ సమావేశం ఒకవెంటనొకటిగా జరగవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. భూసంస్కరణల బిల్లులోని కొన్ని ముఖ్యాంశాలపై కేంద్ర అధికారులతో చర్చలు జరపడానికి అక్టోబరు 18 వ రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఢిల్లీ వెడతారని అన్నారు. ఈబిల్లును పరిశీలిస్తున్న ఉభయసభల సంయుక్త సెక్టు కమిటీ నవంబరు మధ్యలోసమావేశమై తమ నివేదికను ఖరారుచేయవచ్చునని అన్నారు. కాంగ్రెసుశాసనసభాపార్టీ అంతకుముందుసమావేశమై రెవిన్యూ మంత్రి ఢిల్లీలోజరిపిన చర్చల దృష్ట్యా బిల్లుపై పార్టీ అభిప్రాయాల్నిరూపొందిస్తుంది

ప్రజలలో కొందరు తోటలు మున్నగు వాటిని పరిమితినుండి మినహాయించాలంటున్నారనీ, కేరళలో ఆమోదించబడిన బిల్లు. మరికొన్ని రాష్ట్రాలలో ప్రతిపాదించబడే బిల్లుల్ని బట్టి ఈ మినహాయింపు సమంజసమన్నారు.

[లోగడ శాసనసభలో ప్రతిపాదించిన ఆంధ్రప్రదేశ్ భూమి పరిమితి బిల్లు తోటల్ని మినహాయించలేదు]

దేశంలోని యితర రాష్ట్రాలలోని ప్రతిపాదనలపై బిల్లులో కొన్ని మార్పులు చేయవచ్చునన్నారు-

భూసంస్కరణల శాసనం చాల ముఖ్యమైన చర్యఅనీ, దాన్ని అన్ని పార్టీలూ సమర్థిస్తాయనీ ముఖ్యమంత్రి అన్నారు.

సంయుక్త సెక్టు కమిటి ప్రస్తుతం రాష్ట్రంలో పర్యటిస్తున్నదనీ నవంబర్ 13,14 తేదీలలో చివరి సమావేశాలు జరుపుతుందనీ ముఖ్యమంత్రి అన్నారు-

పరిమితి నిర్ణయం, తోటలు లాటి కొన్ని యితర భూములకు మినహాయింపు అనే రెండు ముఖ్య అంశాలను యిప్పుడు పరిశీలించవలసి ఉన్నదన్నారు. తెలంగాణాలో ఉన్నరు- 3,600 పరిమితి, బిల్లులో ప్రతిపాదించబడిన రు- 5,400 పరిమితిల మధ్య సమన్వయాన్ని సాధించాలన్నారు-

చాలమంది శాసన సభ్యులు డిసెంబర్ 1 నుండి 10 వరకూ జరిగే జిల్లా పరిషత్ల ఎన్నికలలో పాల్గొంటారు గనుక ఉభయ శాసనసభల సమావేశాలు డిసెంబర్ 14 నుండి జనవరి 10 వరకూ జరుగుతాయని ముఖ్యమంత్రి అన్నారు—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిన్న గ్రీన్‌లాండ్స్‌లో సమావేశమై రాష్ట్రములో ప్రతిపాదించబడే భూ సంస్కరణలను గురించి సాధారణ చర్చ జరిపిందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలోనే రెవిన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి ఢిల్లీ వెళ్ళి ప్లానింగ్ కమిషన్ సభ్యుల్ని కలుసుకొని బిల్లుపై చర్చించాలని నిర్ణయించబడింది-

మృత సైనికుల భార్యలకు ధనసహాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

అధికారు హోదాకంటే తక్కువ హోదాగల సైనికులు పనిచేస్తూండగా మరణించినా లేదా ఉద్యోగ విరమణానంతరం ఆయుధాలతో సాయుధ దళాలలో పరికి సంబంధము లేనికారణాలవల్ల మరణించినా, వారి భార్యలకు కుటుంబ పింఛనూ, లేదా కృతజ్ఞతా పూర్వకంగా ప్రతి ఫలాన్ని మంజూరు చేసేందుకు అధికార మిచ్చే ప్రభుత్వపుటుత్తరువులు 1957 డిసెంబరులో జారీ అయ్యాయని రక్షణ మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు- 1957 అక్టోబరు 1 నుంచి యీ ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి-

1953 జూన్ 1 నుంచి 1957 సెప్టెంబరు 30 లోగా మరణించిన అధికారుహోదా లేనిసైనికులభార్యలకు స్థూల ఉత్తర్వుల ప్రకారము యివ్వదగు ఎవార్డులలో నూటికి 50 వంతులను ధార్మికంగానూ, ప్రత్యేక ప్రాతిపదిక పైనా మంజూరు చేయాలని ప్రభుత్వము యిప్పుడు నిర్ణయించారు—

వారి భార్యలు యీ ధార్మిక బహుమతుల కోసము తమ క్లెయిములను ఆయా రికార్డు ఆఫీసులకు పంపుకోవాలి-

— —

ఇండియా- ఇటలీలమధ్య వాణిజ్య ఒప్పందం

రోమ్, అక్టోబర్ 7

ఇండియా-ఇటలీ దేశాలు క్రొత్త వాణిజ్య ఒప్పందాన్ని చేసుకున్నాయి- దీనివల్ల ఉభయ దేశాల మధ్య వాణిజ్యం ఆర్థిక సంబంధాలు పెరుగగలవని ఆశించబడుచున్నది.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజక్టుల అమలు

ద్వితీయ ప్రణాళికలోనే జరగగలదని ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్, అక్టో 8

కృష్ణానదిపైరు- 34 కోట్లు ఖర్చయే శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్, ప్రాజక్టు గోదావరి నదిపైరు- 15కోట్ల ఖర్చుతో ఒక ఇరిగేషన్ ప్రాజక్టును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే చేపట్టడానికి కేంద్రం అంగీకరించగలదనే ఆశాభావాన్ని శ్రీ సంజీవరెడ్డి వ్యక్తపరిచారు-

ఈరెండు ప్రాజక్టులు చాల ప్రయోజనకరమయినవి కావడంవలనద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోనే వాటిని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సుకపడుతున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు-

దేశములోకెల్లా శ్రీశైలం ప్రాజక్టు చౌకగా అవుతుందనీ. 5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తూ 2 లక్షల ఎకరాలభూమికి నీటిని సరఫరా చేస్తుందనీ ఆయనన్నారు.

పోచంపాడు ప్రాజక్టు తెలంగాణా ప్రాంతములో మూడులక్షల ఎకరాల భూమికి ప్రయోజనాన్ని కలిగిస్తుంది-

వెనిజులాతో దౌత్య సంబంధాలు

ఏర్పరచుకోవాలని భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 8

ఇండియా-వెనిజులాలమధ్య యిప్పుడున్న స్నేహ సంబంధాలను పటిష్టం చేసుకుంటూ మరింత అభివృద్ధిచేసేదేశంతో భారత ప్రభుత్వం వెనిజులా రిపబ్లికు ప్రభుత్వాలు పరస్పరందూత్య సంబంధాలేర్పరుచుకునిదూత్య కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించాయని విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు-

వెనిజులా ప్రభుత్వం న్యూఢిల్లీలో దూత్య కార్యాలయాన్నేర్పాటు చేసుకునేందుకు అంగీకరించారనీ తెలిసిందనీ భారత రాయబారి వెనిజులాలో కూడా దూత్య వ్యవహారాలునిర్వహిస్తారనీకూడా ఆపత్రికాప్రకటనలో ఉంది-

రు. 1500/- ఉచితము

అమృత్‌సర్ లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారుచేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము, మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్ట లేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 8 తులములకు రు. 7/-, 6 తులములకు రు 18/-, 15 తులములకు రు 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కాదని రుజువు పరచే యెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి—

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

హుసేన్ సాగర్ పవర్ హౌస్ వద్దగల లొగ్గు బూడిద

వేలం అమ్మకం

1959 అక్టోబరు 19 వ తేదీ ఉదయం 10 30 గంటలకు.

హుసేన్ సాగర్ వద్దకల లొగ్గు బూడిదను విద్యుచ్ఛక్తిశాఖ పరిధిలోనున్న అక్షవర్గలయిన మెసర్స్ తె మూసా అండ్ సన్స్‌వారు బహిరంగ వేలం ద్వారా వేలంలో యెక్కువ పాడిన వారికి విక్రయిస్తారు. ఈ అమ్మకం, అమ్మకపు సాధారణ నిబంధనల ననుసరించి ఒక సంవత్సరంవరకు నిలువ కొలతద్వారాగానీ, లేదా రన్నింగ్ కంట్రాక్టు ప్రాతిపదికపై గానీ జరుగుతుంది.

అమ్మకపు నిబంధనలను యీ క్రింద సంతకంచేసినవారి కార్యాలయంనుంచి రూ. 1 దెల్లించి పొందవచ్చును—

(సం) ఎన్. భవనాని,
సూపరింటెండింగ్ ఇంజనీర్, జనరేషన్

పసందైన 12 వ సంయుక్త వారము.

రాజశ్రీ ప్రొడక్షన్స్

"శభాష్ రాముడు"

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, రేలంగి.

సాగర్ & అలంకార్
హైదరాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

మార్కండేయ-వరంగల్. భారత్ టాకీస్ - కరీంనగర్.
(Nima) రాజశ్రీ రిలీజ్.

6 వ సంయుక్త వారము
లలిత్ కళామందిర్ వారి

* జాల్ సాజ్ *

తా॥ మాలాసిన్హా, కిశోర్‌కుమార్, ప్రాణ్ & హెలెన్
సంగీతం: ఎస్. దత్తా.

లిబర్టి & మినర్వా
హైదరాబాదు. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
ప్రభాత్ టాకీస్ — నిజామాబాద్.
(Nima) అమర్ పిక్చర్స్ రిలీజ్.

10 వ సంయుక్త వారం:
ప్రతివారు మాచి ఆనందించుచున్న ఉత్తమ చిత్రం
పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్టబ్రహ్మన

[గేవాకలర్ తెలుగు చిత్రం]

తా॥ శివాజీగణేశన్, పద్మిని, రాగిణి.

దర్శకుడు, నిర్మాత: బి. ఆర్. పంతులు.

సంగీతం: వెంకటాచారి.

కమల్ అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్
హామా - వరంగల్.
ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30
(Trupix) - శ్రీ పిక్చర్స్ రిలీజ్ -

నిర్మల వాచనాలయం దుస్థితి

నిర్మల, అక్టోబర్ 8

నిర్మల తాలూకా కేంద్రంలో లైబ్రరీ లేని లోటును తీర్చుటకు ఇక్కడి పురప్రముఖులు కూడి న్యూబజార్‌లో వాచనాలయాన్ని 4 వ జూలై 1958 లో స్థాపించిరి. ఈ లైబ్రరికి 12గురు ముఖ్యసభ్యులు, 9 గురు ఇతర సభ్యులు ఉన్నారు. తర్వాత దీనిని ప్రభుత్వము స్వాధీన పరచుకొన్నది. డి-ఇ॥ శ్రీ విశ్వనారాయణగారు 25కుర్చీలు సప్లయి చేసినారు. 1959 లో శ్రీ విశ్వనారాయణచే లైబ్రరీ యొక్క మొదటి వార్షికోత్సవము జరుపబడెను. అప్పుడే లైబ్రరికై రెండుపెద్దచేబిల్సు, 5 పెద్ద అల్మారాలు, ఒక కార్డెన్ చేర్ సప్లయి చేయబడెను. 800 గ్రంథములు కూడా సప్లయి చేయబడెను, శ్రీ విశ్వనారాయణ తానాడు మాట్లాడుతూ దీనిని అభివృద్ధి పరుస్తామని అన్నారు. కాని వారు ట్రాన్స్‌ఫర్ అయినారు- లైబ్రరి ప్రారంభమయిన నుండి దీనికి సి. ప్రకాశ్ అసిస్టెంటుగా వుంటూ వచ్చారు. ప్రథమ వార్షికోత్సవ సందర్భమున డి-ఇ-ఒ- గారు మాట్లాడుతూ అక్టోబరు జీతము అనాటినుండి 10 రూ-నుండి 30 రూ-లుగా పెంచబడుతుందనీ, తర్వాత 45 రూ-వరకు అవుతుందనీ, దీనిలోకి ఒక క్లర్కును మరియు ఒక చప్రాసీని సప్లయి చేస్తానని అన్నారు- ఇదివరకు చప్రాసీ లేలేదు- కాని 1959 జూలైలో ఒక క్లర్కు వచ్చినాడు, కాని అతనికి లైబ్రరీ ఛార్జీ ఇచ్చుటకు సెక్రెటరీ నిరాకరించారు. అందువల్ల ఏమీ చేయలేక అతడు వుద్యోగానికి రాజీనామా ఇచ్చాడు, ఇప్పటికీ లైబ్రరీ సెక్రెటరీ చేతిలోనే వుంది. ఒక్క గ్రంథమైనా పాఠకులు చదువుటకు ఏర్పాటు కాలేదు. వాచనాలయం నామమాత్రంగా పుస్తక ప్రదర్శన శాలగా తయారయింది. అక్టోబరుకు మేనెలనుండి ఈ నెల వరకూ 5 నెలల జీతము ఎడ్యుకేషన్ ఆఫీసునుండి రాలేదు, డి-ఇ-ఒ- గారు ఈ లైబ్రరిపై కించిత్తయినా శ్రద్ధ చూపక పోవుటవలన అర్థిక ఇబ్బంది వలన లైబ్రరికి పది ముఖ్యమైన పత్రికలు బందుచేయుమని సెక్రెటరి గారు అన్నారు, బందు కూడా అయినవి- [ఒ-వి-]

కొప్పోలు హత్యకేసు

నిందితులు నిర్దోషులని జడ్జీతీర్పు

కడప, అక్టో 8

కొప్పోలు హత్యకేసులో నిందితులు పదకొండుమంది నిర్దోషులుగా కడప జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి- సుబ్బారావు తీర్పు ఇచ్చారు- ఈ కేసులో నిందితులు పాలంపల్లి తిరుపాల్ రెడ్డి, పాలంపల్లి పెద్ద సుబ్బన్న, పాలంపల్లి సంతన్న, పాలంపల్లి బోదన్న, పాలంపల్లి బోరెడ్డి, మాదిగ బుచ్చిగాడు, పుత్తా పెద్ద సుబ్బారెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా చిన్న వెంకట సుబ్బులు, మోపూరు చిన్న ఎల్లారెడ్డి, మోపూరు ఎల్లారెడ్డి-

రేడియో కార్యక్రమాలు

హైదరాబాద్ - ఎ

శనివారం, అక్టోబర్ 10

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ॥) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని: నవరాత్రి కీర్తనలు 7-00 తె-వా. 7-15 "కలియుగ వైకుంఠము" (విజయవాడనుండి రిలే) 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం 9 00 వార్తాసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి [విజయవాడ నుండి రిలే], 1-30 కర్పూర మంజరి నాటిక [విజయవాడ నుండి రిలే], 1-50 తె-వా. 2-00 వయోలిన్: నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 లొమ్మరిల్లు [విజయవాడనుండి రిలే], 3-00 వేదారణ్యం వేద మూర్తి బృందం: వాదన్వరం, 4-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00 తె-వా. 7-15 దరహా ప్రత్యేక కార్యక్రమం [హిందీ] 7-30 అస్పృశ్యతా నివారణకు పూర్వ మహాపురుషుల ప్రయత్నాలు: రామానుజాచార్యులు వార్తాసంగము [విజయవాడ నుండి రిలే], 7-40 వార్తాసంగం [ఉర్దూ], 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఆంగ్లములో, 8-15 మధుసూదన్ భాటే [ఎ॥], 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామసంగీతం [రి], 8-45 ఎ-వి- సావిత్రి: లలిత్‌సంగీత్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము [ఢిల్లీ నుండి రిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9 00 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె 2-10 వయోలిన్: నిలయ విద్వాంసుడు. 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 హైదరాబాద్ ఎ వలె, 4-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60-14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె 7-40 ఎ-వి- సావిత్రి: లలిత్ సంగీత్, 7-50 హైదరాబాద్ ఎ వలె, 9 15 హాస్యవల్లరి [విజయవాడ నుండి రిలే], 9-30 హైదరాబాద్ ఎ వలె. 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ॥ 6-30 శుభోదయం 6-40 శ్రీ వెంకటేశ్వర సుప్రభాతమ్, 7-00 తె-వా, 7-15 "కలియుగ వైకుంఠము" తిరుపతినిగూర్చిన డాక్యుమెంటరీ రూపకం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [హైదరాబాద్ నుండి రిలే], 1-00 వనితావాణి, 1-30 కర్పూర మంజరి, 1-50 తె వా, 2-00 పిల్లలకు సంగీత శిక్షణ, 2-20 బొమ్మరిల్లు 3-00 ప్రసార సమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 అస్పృశ్యతా నివారణకు పూర్వ మహాపురుషుల ప్రయత్నాలు: రామానుజాచార్యులు ప్రసంగము, 7-40 ఫిల్మ్ సంగీతం [రి], 8 00 పేక్ మదీనా సాహెబ్, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 పేక్ మదీనా సాహెబ్, 9-00 ఆం-వా, 9-15 హాస్యవల్లరి. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము [ఢిల్లీ నుండి రిలే) 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు

అమలుపరచు అంశాలగూర్చి చర్చకు ఇంజనీర్ల సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 8

రు- 50 లక్షలనుండి ఒక కోటి వరకు ఖర్చుతో కూడుకొన్న మధ్యతరగతి ఇరిగేషన్ ప్రాజెక్టులగూర్చి చర్చించుటకు రాష్ట్ర ఇరిగేషన్ ఇంజనీర్ల సమావేశాన్ని ఈ నెలాఖరులో జరుపదలస్తున్నట్లు మఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మధ్యతరహా ప్రాజెక్టులను ఏయే ప్రాంతాలలో ఎప్పుడు చేపట్టాలో ఈసమావేశంలో ఆలోచించబడగలదు.

ప్రజా రంజక సాహిత్యానికి ప్రోత్సాహం

శ్రీయుతులు బులుసు వెంకట సుబ్బారావు, సామ్రాజ్యం శ్రీనివాసరావుగార్లకు బహుమతులు

న్యూఢిల్లీ, అక్టో 8

ప్రజారంజక సాహిత్యాన్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకం క్రింద కొత్తగా అత్యుత్తమైన వారికి భారతీయ భాషలలో రచించిన గ్రంథాల ఆధారపోటీ ఫలితాలను కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది ఆ ప్రకటనలో యిలావుంది:- ఆ ఫలితాలను బట్టి 30 మందికి 500 రూపాయల బహుమతులు ప్రకటించ బడ్డాయి

తెలుగు:- శ్రీ బులుసు వెంకట సుబ్బారావు రచించిన "మన ప్రణాళికలు" అన్న గ్రంథానికి, శ్రీ సామ్రాజ్యం శ్రీనివాసరావు రచించిన "సుందర మందిరం" అన్న గ్రంథానికి చెరొక బహుమతి లభించింది.

తమిళం:- శ్రీ సి- ఎస్- వైథీశ్వరన్ అనే వైథన్న రచించిన "పింగన్" అన్న గ్రంథానికి, శ్రీ పి-గణశేఖర్ రచించిన తింగళోతింగళ్ అన్న గ్రంథానికి చెరొక బహుమతి లభించాయి.

కన్నడం:- శ్రీ అమెంబల్ శంకర నారాయణ నవాడా రచించిన ఉపనిషత్తినకన్నక తెగలు అన్న గ్రంథానికి బహుమతి లభించింది.

మళయాళం:- శ్రీ కె-సి-సి-మీనన్ రచించిన కటాలుమ్ మనుష్యానామ్ అన్న గ్రంథానికి బహుమతి వచ్చింది.

హిందీ- శ్రీ రాజేంద్ర శర్మ రచించిన పట్లుజ్ లేక హాసీ శ్రీ దేవ్ రాజ్ దినేష్ రచించిన దానవీరకర్ణ, గోదావరి అన్న గ్రంథాలకూ, శ్రీ మన్ మోహన్ మదారియా రచించిన ఆజీక్‌లోక్ కథాయెన్, అన్న గ్రంథానికీ, శ్రీ రాజేంద్ర అవస్థి తిషిట్ రచించిన నయా తిరాథ్ అన్న గ్రంథానికీ, శ్రీ విష్ణు ప్రభాకర్ రచించిన శంకరాచార్య అన్న గ్రంథానికి బహుమతులు వచ్చాయి. ఇప్పుడు వివిధ భారతీయ భాషా గ్రంథాలలో బహుమతులు వచ్చిన గ్రంథాలలో మరో 5 ఉత్తమ గ్రంథాలను ఎంచి, వాటికి ఒక్కొక్కదానికి మరో 500 రూపాల అదనపు బహుమతినిస్తారు- ఇందు నిమిత్తం బహుమతులు పొందిన గ్రంథాలు రచయితలు ఆ గ్రంథాల ఆంగ్లానువాదాలకు అదనపు బహుమతులు నిర్ణయం నిమిత్తం పరిశీలనకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖకు పంపవచ్చును- ఈ అదనపు బహుమతులు 1960 జనవరిలో ప్రకటిస్తారు.

చరఖా జయంత్యుత్సవముల సందర్భంగా పోటీలు

నూలువడకుటలో గెలచిన వారికి బహుమతులు

హైదరాబాద్, అక్టో 8

చరఖా జయంతి ఉత్సవాల సందర్భంగా బొగ్గులకుంటలోని శ్రీ నికేతన్‌లో హైదరాబాద్ ఖాదీ సమితి నూలువడుకు పోటీలు జరిపారు. ఖాదీ బోర్డు, ఖాదీ కమీషన్, ఖాదీ సమితి మున్నగు కేంద్రాలలో శిక్షణపొందిన 25 మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు. యాఖూత్‌పూరా ప్రాంతానికి చెందిన కుమారి అమీనా బీ ప్రథమురాలుగా నెగ్గి రు. 35 బహుమతుల పొందినది. శ్రీమతి బందమ్మ, శ్రీమతి అమీనాబీ ఈ పోటీలో వరుసగా రెండవ మూడవ వారుగా ఎన్నికయినారు, వీరికి రు. 25 మరియు రు 15 బహుమతిగా లభించాయి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును, యౌగ్యతను సంపాదించుకొనుటకు చేసే ప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో

వెంటనే సంప్రదించండి డాక్టరు గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చునుత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశము వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులన్నగూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్
వాంపల్లిచమన్ పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాద్.

పాక్ అధ్యక్ష మంత్రి మండలితో బర్మాప్రధాని చర్చలు

వాణిజ్య సంబంధాలు, ఇతర అంశాల గూర్చి

కరాచి, అక్టో 8

పాకిస్తాన్ అధ్యక్ష మంత్రి మండలితో నిన్న సాయంత్రం బర్మాప్రధాని జనరల్ నీవిన్ గంటన్నరసేపు సంప్రదించారు- వీరు ఏయే అంశాలు చర్చించారో తెలియ రాలేదు- పరస్పరం ప్రయోజనకరమైన అంశాల చర్చించారని తెలుస్తున్నది- ఉభయ దేశాల వాణిజ్య సంబంధాలు ముఖ్యముగా బర్మా, తూర్పు పాకిస్తాన్ మధ్య వ్యాపార సౌకర్యాలు చర్చకు వచ్చినవి-

నాగార్జున సాగర్‌లో 'గాంధీ జయంతి'

హైదరాబాద్, అక్టోబరు 7

నాగార్జునసాగర్‌లో అన్నివర్గాల ప్రజలూ గాంధీజయంతిని వైభవోపేతంగా జరుపుకొన్నారు-

ఈ సందర్భంలో డాం సూపరింటెండింగ్ ఇంజనీర్ మేజర్ ఎం-రంగస్వామి నాయకత్వంలో అంతా సాముదాయక ప్రార్థనలు, భజనలలో పాల్గొన్నారు-

ఆ తరువాత కార్మికులు పనిలో ప్రవేశించి అత్యంత ఉత్సాహవంతంగా పనిచేశారు-

నాగార్జునసాగర్ డాం చీఫ్ ఇంజనీర్ జఫర్ అలీ కంట్రాక్టర్లను అభినందించారు- రాత్రి సాంస్కృతిక కార్యక్రమం కూడ జరిగింది-

నేటి రాత్రి

రష్యా పంపిన 8 వ స్పుత్నిక్ అగోచరమైన చంద్ర గోళపు భాగమును ఫోటో తీయుట వింతగాదు.

వి. శాంతారామ్

తన నైపుణ్యముచే వన్నెలుచిందే పంచరంగులచిత్రముతయారుచేయుట వింతగొల్పును.

రాజ్‌కమల్ కళామందిర్ వారి పూర్తి పంచరంగుల చిత్రం



నవ్ రంగ్

సంగీతం: సి. రామచంద్ర.

నటీనటులు:
అంజాలిరాణి "సంధ్య", మహిపాల్, ఆగ, ఉల్హాస్, నందన మరియు రామచంద్ర అను ఏడుగ, మోతి అను నాట్యమునేర్చిన గుర్రము

ప్రభాత్
హైద్రాబాద్.
ఫోన్: 34543
ప్యారడైజ్
సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు:
3-00, 6-15, 9 30 గం॥
ఫోన్: 6964
అలంకార్ చిత్ర ప్రయివేట్ లిమిటెడ్ వారి విడుదల.
[Nima]

విజయవాడ హత్యకేసు:

ఉమామహేశ్వరిచే తన ప్రకటన ఖండన

వికల మనస్కత్వమై పోలీసుల ఒత్తిడికి ఏదో చెప్పానని వివరణ

విజయవాడ, అక్టోబర్ 8

విజయవాడలోని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ గజపతిరావు వాయుడు భార్య హత్యానేరములో ఆయన కుమార్తె కుమారి ఉమామహేశ్వరి ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా సిన్న సాక్ష్యం చెప్పింది.

సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరగుతున్నప్పుడు, ప్రాసిక్యూషన్ సాక్షి కుమారి ఉమామహేశ్వరి తన సాక్ష్యంయిస్తూ తాను లోగడ తాలూకా మేజిస్ట్రేటు కోర్టుముందు చేసిన ప్రకటనను ఖండించినది- పోలీసులు తన కొక ప్రైవుచేసిన ప్రకటన యిస్తూ దానిని మెజిస్ట్రేటుముందు చెబితే తనతండ్రికి లాభకరమనిచెప్పారన్నది. ఆరోజున తాను వికలమనస్కయై ఉన్నందున మెజిస్ట్రేటుకు తాను ఏమిచెప్పానో, దాని పర్యవసానమేమిటో అర్థం చేసుకోలేదన్నారు- తనతండ్రి విడుదల కావడమే తన ప్రధానాశయమన్నది-

అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తాను పరీక్షచేయగా మేజిస్ట్రేటు ముందు ఆగస్టు 10వ తేదీన చెప్పినమాటల్ని ఖండించినది- తనను పోలీసులు తప్పుదారిపట్టించి అలా చెప్పించారన్నది- కోర్టు విచారణను అక్టోబర్ 12కు వాయిదావేసింది.

1959 ఆగస్టు 10 వ తేదీన తన యింట్లో భార్య కమలమ్మను హత్య చేశాడనే ఆరోపణపై అతనిని అరెస్టు చేశారు-

.....

పాఠశాలల్లో నిర్బంధంగా ఆయుర్వేద బోధన

డా॥ ఆచంట లక్ష్మీపతి కోరిక

ఏలూరు, అక్టోబర్ 7

భారతదేశంలోని పాఠశాలలో నిర్బంధ పాఠ్యప్రణాళికలో చేర్చి ఆయుర్వేదాన్ని బోధించాలని రాష్ట్ర ఆయుర్వేదబోర్డు అధ్యక్షుడు డా॥ ఆచంట లక్ష్మీపతి కోరారు.

గ్రామవైద్యుల రవజట్టు వీడ్కోలు సభ స్థానిక కేంద్రాసుపత్రిలో జరిగినప్పుడు డా॥ లక్ష్మీపతి ప్రసంగిస్తూ ప్రాచీన కాలంలో మన దేశమందు వైద్యులకేకాక ప్రతివారికీ రోగాల్ని గురించి మందుల్ని గురించి తెలియజెప్పేవారనీ ఆర్థతిని తిరిగి ప్రారంభించాలనీ అన్నారు.

గాంధీజయంతి సందర్భంగా ఏలూరు తాలూకాలో అనేకచోట్ల డా॥ లక్ష్మీపతి ఆరోగ్యాంశాల్నినడిపారు- పంచశుద్ధి, ఆసనాల అనుసరణద్వారా ఎవరి ఆరోగ్యానికి వారు కృషి చేస్తామని ప్రజలు శపథం పూనాలని ఆయన కోరారు ఆయన జన్మస్థానం మాధవరం, ఏలూరు, విజయవాడ మున్నగు చోట్లకూడా ఆయన ప్రసంగించారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాల ఫిలింల ప్రదర్శన

హైద్రాబాద్, అక్టోబర్ 8

గత నెల హైద్రాబాద్, సికింద్రాబాద్ అంటనగరాలలో రాష్ట్రప్రభుత్వ సమాచార పౌరసంబంధశాఖ వ్యవసాయిక మరియు సమాజాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 21 ఫిలిముల ప్రదర్శించినది. ఈ ఫిలింలను 14620 మంది చూచారు-

ఇండియన్ టెలిఫోను ఇండస్ట్రీస్‌లో లక్ష్యానికి మించి ఉత్పత్తి

తెలుగూరు, అక్టో 8

ద్వితీయ ప్రణాళిక అంతం నాటికి ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో వార్షికోత్పత్తి లక్ష్యం 65.000 టెలిఫోన్లుగాను 45000 ఎక్స్ఛేంజీ లైన్లుగాను నిర్ణయించబడింది కాగా ఇప్పుడు 1960-61లో 1.20.000 టెలిఫోన్లను 71 000 ఎక్స్ఛేంజీ లైన్లను ఉత్పత్తి చేయాలని ఫ్యాక్టరీ ఉద్దేశిస్తోంది. అంటే టెలిఫోన్ల ఉత్పత్తి నిర్ణీతలక్ష్యంకంటే 85శాతం ఎక్స్ఛేంజీ లైన్ల ఉత్పత్తి నిర్ణీత లక్ష్యంకంటే 60 శాతం అధికంగా ఉంటుంది-

ఇండియన్ టెలిఫోనుఇండస్ట్రీస్‌లో యిది వరకే ద్వితీయ ప్రణాళిక లక్ష్యానికిమించి టెలిఫోన్లు ఎక్స్ఛేంజీ లైన్లు వార్షికంగా ఉత్పత్తి అవుతున్నాయి. ద్వితీయప్రణాళికాకాలంలో మొత్తం 3.20 000 టెలిఫోన్లు 2.15 000 ఎక్స్ఛేంజీ లైన్లు ఉత్పత్తి అవుతాయని అనుకున్నారు. కాగా ద్వితీయ వార్షిక మొదటి మూడున్నర ఏళ్ల లోనే 1956 ఏప్రిల్ నుంచి 1959 సెప్టెంబరు వరకు-ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో 2.37,000 టెలిఫోన్లు 150,000 ఎక్స్ఛేంజీలైన్లు ఉత్పత్తి అయ్యాయి-

మిగతా ఒకటిన్నర ఏళ్ళకాలంలో మరో 1,75,000 టెలిఫోన్లు 1.00 000 ఎక్స్ఛేంజీలైన్లు ఉత్పత్తి అవుతాయని అంచనావేశారు. అంటే ప్రణాళికా లక్ష్యంకంటే టెలిఫోన్లు 92 000 ఎక్స్ఛేంజీలైన్లు 35000 అధికంగా ఉత్పత్తి అవుతాయి-

వీటితోడు ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో రైల్వేలకు అవసరమైన కొన్ని రకాల పరికరాలనుగూడా ఉత్పత్తి చేస్తున్నారు- వీటిని అప్పుడే బట్వాడా చేయడంగూడా ప్రారంభించారు- మొదట్లో యీ సామగ్రిని ఇక్కడ ఉత్పత్తి చేయాలనే సంకల్పం లేదు- టెలిఫోను ఎక్స్ఛేంజీ సామగ్రితో పాటు ట్రాన్సమిషను పరికరాలనుకూడ యిక్కడ తయారు చేస్తున్నారు- పైనమూనాల తయారీమొదలైన కృషికూడ యిక్కడ జరిగింది- మేలిరకం టెలికమ్యూనికేషను సామగ్రిని ఉత్పత్తి చేయాలన్నదే ఇండియన్ టెలిఫోను ఇండస్ట్రీస్ విధానం. ఈ విధానంలో అంతర్భాగంగా ఇక్కడ పరిశోధనా అభివృద్ధి కార్యక్రమాలనేకం సాగుతున్నాయి-

---

చిత్తరంజన్ యంత్రాగారానికి కొత్త జనరలు మేనేజరు

శ్రీ కె. సి. లాల్ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

రైల్వే మంత్రిత్వశాఖలో పరిశోధనలూ, నమూనా, ప్రమాణీకరణ శాఖలో ప్రమాణీకరణ [మెకానికల్] ఉపశాఖకు ప్రస్తుతం డైరెక్టరుగా వున్న శ్రీ కె. సి- లాల్ చిత్తరంజన్ రైలింజన్ల యంత్రాగారానికి జనరలు మేనేజరుగా నియమితులైనట్లు రైల్వే మంత్రిత్వశాఖ [రైల్వే బోర్డు] ఒక ప్రకటనలో తెలిపింది-

ఉద్యోగ విరమణకు ముందు సెలవు మీద వెళ్ళిన శ్రీ కె- రామచంద్రన్ స్థానంలో శ్రీ లాల్ నియమితులవ్వాలని కూడా అందులో వుంది-

ఆంధ్రప్రదేశ్‌లో పేరెన్నికగన్నవి

సర్ సిల్క్ ఫాబ్రిక్స్

స్త్రీ, పురుషుల అలంకరణకు అత్యుత్తమమయినవి.

ఏజంట్లు:

రుంగ్ట & కంపెని
పత్తర్ గట్టి
హైద్రాబాద్
ఫోన్: 5560

మహాత్మాగాంధీరోడ్
సికింద్రాబాద్
ఫోన్: 74291

దసరా అమ్మకమునకు, నవీనరకములు వచ్చినవి.
[A. A.]

6 వ సంయుక్త వారము
అద్భుతమైన కుటుంబములకు ఆకర్షణీయ చిత్రము.
అనుపమ చిత్రా వారి

సంతాన్

తా॥ రాజేంద్రకుమార్, కామినికదం, నజీర్ హుస్సేన్, చోద్యమైన దేవిఅశ్విని, డేవిడ్, నూతననటుడు రీటారాయ్-

దర్శకత్వం: జ్యోతిస్వరూప్. సంగీతం: దత్తారాయ్.

జమ్‌ఖుద్ మహల్ చిత్ర
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
[Trupix] - కవితా పిక్చర్స్ రిలీజ్.

ఇండియా- చైనా సరిహద్దులు

[1 వ పేజీ తరువాయి]

టిబెటులో హిమాచల ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌ల సరిహద్దు- స్పష్టంగా పేర్కొన్న నీటిగట్టుల నను సరించే ఈ రేఖ పొడవు దాదాపు 320 మైళ్ళు హిమాచల ప్రదేశ్‌లో అది సర్లెజ్ నది తూర్పు వడమటి పాయలమధ్య జల రేఖ- ఉత్తర ప్రదేశ్‌లో ఒక వైపు సర్లెజ్‌కూ, మరోవైపున శాతీ, అలఖ్ నంద, జద్ గంగాల మధ్య రేఖ, జల రేఖ మీదవున్న మానా, నీతీ. కుంగ్రి, బింగ్రి, బార్చా, లిపులేఖ్ అనే ఆరు కనుమలూ భారత చైనా దేశాల మధ్య కనుమలుగా 1954 ఒప్పందం లో పేర్కొన్నారు. ఈ ప్రాంతము లోని మహా హిమాలయా పర్వత శ్రేణి కొన్నిచోట్ల యీ జల రేఖకు 30 నుంచి 40 మైళ్ళదక్షిణ గావుంది. దాదాపు వందచదరపుమైళ్ళ విస్తీర్ణం గల నీలాంగ్- జాధాంగ్ ప్రాంతం ఎప్పుడూ భారతీయ ప్రాంతంగానే వుంటూవచ్చింది.

సిక్కిం- టిబెటులమధ్య సరిహద్దు:- 1890 వ సంవత్సరపు ఆంగ్లో- చైనీస్ ఒప్పందంలో యీ సరిహద్దును పేర్కొన్నారు- ఆ తరువాత, 1895 లో ఆ సరిహద్దు రేఖను నేలమీద గుర్తించారు. అన్ని చైనాదేశపటాలూ యీ సరిహద్దును సరిగానే చూపుతున్నట్లు కనిపిస్తోంది.

భూటాన్, టిబెటుల మధ్య సరిహద్దు:- ఇది వాడుకరీత్యా వచ్చిన సరిహద్దు, దాదాపు 300 మైళ్లదూరం అది హిమాలయా పర్వత శ్రేణి వనున్న దిస్తుంది. చైనాదేశపటాలు భూటాన్‌ను ఉత్తరాన రెండు భాగాలుగా చూపి ఆగ్నేయ భూటానులో చెప్పుకోదగిన ప్రాంతాన్ని టిబెటులో భాగంగా చూపుతున్నాయి.

భారతదేశపు ఈశాన్య సరిహద్దు — [మక్ మోహన్ రేఖగా వ్యవహరింపబడుతున్నది] భూటాన్‌లో తూర్పు సరిహద్దునుంచి కాలూ కనుమవద్ద ఒక కేంద్రం వరకూ మన సరిహద్దు వాడుకరీత్యా ఏర్పడినదే- 1914 నాటి సిమ్లా మహాసభలో దానిని సమగ్రంగా స్పష్టపరిచారు. లోహిత్, దిహాంగ్, సుబన్‌సిరి, నాంజాగ్ నదులు అడ్డం వచ్చిన చోటగాక బ్రహ్మపుత్రానది ఉత్తర జలరేఖగుండా ఈ సరిహద్దు పోతోంది. ఈగట్టు చాలాభాగం హిమాలయ పర్వతశ్రేణి- ఆ ప్రాంతంలో కొన్నిచోట్ల అది ఉన్నతశ్రేణి ఒక్కచోట మాత్రం ఈ సరిహద్దురేఖ జలరేఖ నుంచి వేరుగావుంది- అలుదు వల్లి రెండుపవిత్ర సరస్సులూ, మిగ్మిటున్ గ్రామమూ, యాత్రికుల మార్గం టిబెటులో వుండిపోయాయి.

చైనాదేశ పటాల్లోచూపిన ఆ రేఖ ఈ ప్రాంతంలో దాదాపు 32 వేలచదరపుమైళ్ళ విస్తీర్ణమున్న మన భూభాగాన్ని టిబెటులో కలిపివేసింది- ఈ భూభాగంలో మన ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని 3 డివిజన్‌లూపూర్తిగా వున్నాయి- ఆవేమిటంటే కామెంగ్ సుబన్‌సిరి, సియాంగ్, ఇక వాలుంగో దయిన లోహిత్ సరిహద్దు డివిజన్‌లో చాలాభాగంకూడా అందులో కలిసిపోయింది- పశ్చిమాన అతిచివరగా, అస్సాం పీఠభూములలో కొంతభాగం కూడా ఆరేఖ ప్రకారం టిబెటులో చేరివుంది-

నగర వార్తలు

ప్రధాని పర్యటన: రేడియో నివేదికలు

ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుపనున్న పర్యటన విశేషాల్ని ఆకాశవాణి హైదరాబాద్, విజయవాడ కేంద్రాలు ప్రసారం చేస్తాయి హైదరాబాదు రేడియో కేంద్రంనుండి 11 వ తేదీన రాత్రి 8 నుండి 8-20 వరకు 14 వ తేదీన రాత్రి 7-30 నుండి 7 45 వరకు ప్రధాని పర్యటనకు చెందిన రేడియో నివేదికలు ప్రసార మౌతాయి.

చిక్కడపల్లి ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాల

చిక్కడపల్లిలోని ఆంధ్ర విద్యాలయం బాలల దినోత్సవ సందర్భంగా బాపూజయంతినాడు దాదాపు వెయ్యి రూపాయల ఖర్చుతో పాఠశాలకు రేడియో, శబ్దవిస్తార విస్తారయంత్రాలు కొనబడి వాటికి ప్రారంభోత్సవం జరుపబడింది. ఉదయం బాలబాలికలు జండాలతో ప్రభాత ఫేరీ జరిపారు. తర్వాత సభకు ప్రముఖ వ్యాయవాది శ్రీ నేతి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించి రేడియో, మైక్రోఫోను మొదలగు నూతన పరికరములకు ప్రారంభోత్సవము జరిపివారు. ప్రధానోపాధ్యాయులు శ్రీరాజమల్లారెడ్డి ఉపాధ్యాయులు శ్రీదత్తాత్రేయ శ్రీ వి. వి. రమణారావు, శ్రీ ఆర్. వి. శర్మ, శ్రీ సాయిరెడ్డి, శ్రీవిజయరాఘవాచార్య మరికొందరు పాలురు గాంధీ మహాత్ముని గురించి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు ధన్యవాదము లర్పించారు

పీపుల్స్ సహకారగృహనిర్మాణ సంఘం

చిక్కడపల్లి — వివేక నగర్ ప్రాంతాల్లో పని చేస్తున్న పీపుల్స్ కోఆపరేటివ్ గృహ నిర్మాణ సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగి అధ్యక్షులుగా శ్రీ గుండవరపు హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జయంతి లింగయ్య, కార్యదర్శిగా శ్రీ డి. వాగేశ్వరరావు, సహాయకార్యదర్శిగా శ్రీ అప్పారావు, కోశాధికారిగా శ్రీ దిట్టకవిశర్మ ఎన్నికయ్యారు.

ఆంధ్రయువతీమండలిసంగీత పరిషత్

ఆంధ్ర యువతీ మండలిలో కీ. శే. సువర్ల గంగాధరశాస్త్రి సంస్మరణార్థం 7 వ తేదీన సంగీత సభ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగింది. గంగాధర శాస్త్రిగారు యువతీ మండలిలో సంగీత అధ్యాపకులుగా పని చేశారు. శ్రీ యుతులు పర్వతనేని వీరయ్య చౌదరి, సువర్ల నాగేశ్వర శాస్త్రి ఉపన్యసించారు శ్రీకృష్ణశాస్త్రి మాట్లాడుతూ గంగాధర శాస్త్రిగారి వేణుకచేరీలు కాము 49 పళ్లకితమే విని యుంటమనీ వారిని కోల్పోవటం ఆంధ్రదేశానికితీరనిలోటుఅనీఅన్నారు.

యువతీ మండలి సహాయ కార్యదర్శిని శ్రీమతి అవులజయప్రద మాట్లాడుతూ తామంతా శాస్త్రిగారి శిష్యరాండ్రమన్నారు. తరువాత సుబ్రహ్మణ్యశాస్త్రి, శారద, విజయలక్ష్మి, పద్మ, రమ, సుజాత రెడ్డి, జానకి శాస్త్రిగారి దగ్గర నేర్చుకున్న కీర్తనలు గానం చేశారు.

సుల్తాన్‌షాహి నవయువక సంఘం

సుల్తాన్ షాహి నవయువక సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది. ఈ దిగువ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది.

అధ్యక్షులు: టి యన్- సదాలక్ష్మి ఎం-ఎల్-ఏ, ఉపాధ్యక్షులు: కె- వెంకటస్వామి., కార్యదర్శి: సి-యస్-శ్రీనాథ్ రావ్, సహాయ కార్యదర్శి: సి- నారాయణ, కోశాధికారి: పి. దేవేందర్, గ్రంథాలయ సంచాలకుడు. జి- జాంయ్య. ఉప సంచాలకుడు: యం- దామోదర్, సాంఘిక సేవా విభాగ సంచాలకుడు : యస్- నారాయణ్. క్రీడా విభాగ సంచాలకుడు : యం- రామ్‌తింగమ్, ఉప సంచాలకుడు : కె- సత్యనారాయణ శ్రీ విభాగపు సంచాలకులు : ఎం- వీరమణి-

వెంకటేశ్వర టైప్ మరియు పార్టుహౌండ్ సంస్థ

హిమాయత్ నగర్‌లో ఎం-ఎల్-ఏ- క్వార్టర్స్‌కు ఎదురుగా ఉన్న శ్రీ వెంకటేశ్వర టైప్ మరియు పార్టుహౌండ్ ఇన్‌స్టిట్యూట్ ప్రథమ వార్షికోత్సవం మొన్న వైభవోపేతంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల పరిపాలనా శాఖ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ కె. రామమూర్తి యీ ఉత్సవాలను ప్రారంభించారు- సాంకేతిక విద్యాశాఖ డిప్యూటిడైరక్టర్ శ్రీ టి-ఆర్. దాస్ అధ్యక్షత వహించారు-

ఈ సంస్థను నెలకొల్పిన వాటినుండి నేటివరకూ జరిగిన అభివృద్ధిని దేనియల్ జోసఫ్, కుమారి శీలాదేశాయ్ ప్రభృతులు సమీక్షించారు- సంస్థ ఇన్‌ఛార్జి శ్రీ తోట వెంకటరత్నం వాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

మంచిర్యాల మండల కాంగ్రెస్ ఎన్నికలు

మంచిర్యాల, అక్టోబర్ 8

మంచిర్యాల మండల కాంగ్రెసు ఎన్నికలు శ్రీ రామనారాయణ, ఎ.ఆర్. ఇ. గారి అధ్వర్యములో ఈమధ్య జరిగి ఈదిగువ కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డది.

అధ్యక్షులు: శ్రీ ఎ. హనుమాన్లు, ఉపాధ్యక్షులు: ఎమ్ అర్జున రావు కోశాధ్యక్షులు: రామకిషన్ రెడ్డి కార్యదర్శి: గుండారాములు, సభ్యులు ఎస్-ఎల్. శాంతం, జి నరసింగరావు, వి-యస్.ఆర్. ఆంజనేయులు, ఆర్. హెచ్. మిర్జా కో. ఆప్షన్ మెంబరు.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వనూర్యనారాయణ మర్చంటైల్ అండ్‌కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్

ఫోన్ నం. 4412.

హైదరాబాద్, అక్టోబర్ 8

పల్లా ఒక్కంటి 120 కేజీలు

కొత్తపాలెం	62-0-0	64-0-0
వెంకట్లపాలెం	65-0-0	68-0-0
పాలెంట్లపాలెం	74-0-0	77-0-0
కొత్తపాలెం	72-0-0	76-0-0
కూళలు	40-0-0	50-0-0
వరంగల్ పాలెం	74-0-0	78-0-0
గుండులు పెద్దవి	58-0-0	64-0-0
కందులు చిన్నవి	50-0-0	58-0-0
పెసలు	60-0-0	62-0-0
సెనగలు	44-0-0	45-0-0
నల్లగింజలు	75-0-0	85-0-0
పెసర్లు	48-0-0	58-0-0
తెల్లజొన్నలు	52-0-0	54-0-0
పసుపుజొన్నలు	40-0-0	40-4-0
మిరపకాయలు	280-0-0	30 -0-0
వనపు		
ఉల్లిగడ్డ కొత్త	28-0-0	30-0-0
చింతపండు కొత్త	120-0-0	18 -0-0
నల్ల పులవలు	80-0-0	82-0-0
తెల్ల పులవలు	95-0-0	108-0-0
లోధన్ చక్కెర	[సంచి 1కి]	
పెద్ద కందిపప్పు	85-0-0	90-0-0
చిన్న కందిపప్పు	75-0-0	80-0-0
పెసరపప్పు	56-0-0	57-0-0
తెవరపప్పు	71-0-0	75-0-0
మినుపపప్పు	72-0-0	74-0-0
ఆముదాలు	65-0-0	66-0-0
లంకపిండి	59-0-0	6 -0-0
ఇలాతికాయ చిన్న	48-0-0	41-0-0

దేవరకొండ

కలెక్టర్ కాపర కుమార్ దేవరకొండలో పంచాయితీ అధ్యక్షుల గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో పంచాయితీలు ప్రముఖ పాత్రను వహించి దేశాభ్యున్నతికి కృషి చేయవలసి ఉందన్నారు-

నెమ్మాని గ్రామంలో నల్లగొండ డివిజన్ తహసీల్దార్ కార్యాలయాల ఇన్‌స్పెక్టర్ శ్రీ బి- ఎస్. మూర్తి కొత్త పోస్టు ఆఫీసుకు ప్రారంభోత్సవం చేశారు.

యెర్ర నువ్వులు	96-0-0	97-0-0
యెర్రబొబ్బర్లు		
12 కేజీల మణుగు		
అల్లం	12-0-0	18-0-0
యెల్లిగడ్డ	10-0-0	11-0-0
పల్కునూనె	18-12-0	18-18-0
ఆలుగడ్డలు	4-0-0	4-4-0

సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాలలో నేటి సాయంత్రం 6 గంటలకు

భారత ప్రధాని నెహ్రూగారి బహిరంగ సభలో పాల్గొంటారు-

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబరు 8

ప్రారంభం	32.-11
ముగింపు	32-15

హ్యాండీక్రాఫ్ట్స్ & కాటేజ్ ఇండస్ట్రీస్‌హౌస్

గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్.

మా పోషకులు మరియు ఖాతాదారుల సౌకర్యార్థం

వారి దసరా కొనుగోలుకొరకు

అక్టోబరు 9, 10 తేదీలలో మా షోరూమ్ తెరచియుండునని

ఇందుమూలముగా తెలియజేయడమయినది.

తారాగణం :- * అంజలీదేవి * రాజసులోచన * సూర్యకళ * హేమలత * ఎన్. టి. రామారావు * ఎస్. వి. రంగారావు * రేలంగి * సి. ఎస్. ఆర్.

దీపక్ మహల్ హైదరాబాద్ & రాజేశ్వర్ సికింద్రాబాద్ & రాజరాజేశ్వరి వరంగల్

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

[Nima]

ఆషా పారేఖ్
నూతన నటి, చలనచిత్ర రంగమునకు నూతన వెలుగునిచ్చు తార.

ఉషా ఖన్న
తన శాస్త్రీయమైన సంగీతముతో ప్రేక్షకుల నానందపరచు పడుచుపిల్ల.

ఎ. ముఖర్జీ సమర్పించుచున్న

ఫిల్ మాలయవారి,

దిల్ దేకే దేఖో

తా: షమ్మీకపూర్, ఆషాపారేఖ్, సులోచన, రాజ్ మెహర. ముంతాజ్ అలి, సుందర్, మూకనటులు: నిధు శ్రీ మాలిక.

దర్శకత్వం: నజీర్ హుసేన్. సంగీతం: ఉషా ఖన్న. లిరిక్స్: మజ్రూహ్ సుల్తాన్‌పూరి.

త్వరలో మీ అభిమాన థియేటరులయందు రానున్నది.

[Trupix] — చిత్రకళా పిక్చర్స్ విడుదల.

నేడు 3-30 నుండి మహోజ్వలమైన విడుదల

ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు మున్నగు నగరములలో పూర్వపు రికార్డులు మించిపోయిన మహత్తర చిత్రము

గురుదత్ ఫిలిమ్స్ సమర్పించు

కాగజ్ కే ఫూల్

[సినిమా స్టోవులో తయారు చేయబడిన ప్రథమ భారతీయ చలనచిత్రం]

తా: వహీదా రెహమాన్, గురుదత్, జానీవాకర్.

దర్శకత్వం: గురుదత్.

సంగీతం: ఎస్ డి. బర్మన్, లిరిక్స్: కైఫీ అజ్మీ

ఒకే పర్యాయము:

అశోక్ హైదరాబాద్. & మనోహర్ సికింద్రాబాద్.

రెండు సినిమాలలోను సినిమాస్కోప్ లెన్సు మరియు పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేయబడినవి.

గమనిక :- రెండు థియేటరులలోను మొదటివారము ప్రతిరోజు 3 ఆటలు 3-30, 6-30 9-30 గం॥

(Trupix) — జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and published by N. NarothamReddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Printing Press Hyderabad (A.P)